నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
ఆదిలాబాద్
గురువారం | సెప్టెంబర్ 07, 2023 | www.navatelangana.com

వాడిలొద్ది వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు : ఎమ్మెల్యే ఆత్రం సక్కు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

మండలంలోని మోవడ్ గ్రామ పంచాయతీలోని వాడిగూడ అడదస్నాపూర్ మధ్యన గల వాడిలొద్ది వాగు దాటి గత సంవత్సరం ఎమ్మెల్యే ఆత్రం సక్కు గ్రామాన్ని సందర్శించి ప్రజలకు వాగుపై వంతెన నిర్మించడానికి అవసరమైన నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు ఎస్డీఎఫ్ నిధులనుండి రూ.10కోట్ల48 లక్షలు మంజూరైనట్లు ఎమ్మెల్యే ఆత్రం సక్కు తెలిపారు. ప్రజల కష్టాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా ఆయన వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేశారని తెలిపారు. నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

బోనస్ డబ్బుల కోసం ఆందోళన



వేమనపల్లి : బోనస్ డబ్బులు చెల్లించాలని క్యాతనపల్లి, కల్మలపేట గ్రామాలకు చెందిన తునికాకు కూలీలు బుధవారం ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. ఆరు సంవత్సరాల నుంచి పెండింగ్‌లో ఉన్న బోనస్ డబ్బులు కూలీల ఖాతాల్లో జమ చేస్తున్నారని, కానీ కొంత మంది కూలీలు డబ్బులు జమ కావడం లేదని తెలిపారు. మరి కొందరికి రెండు, మూడు వేలు మాత్రమే ఖాతాలో జమవుతున్నాయని ఆందోళనకు దిగారు. తునికాకు సేకరించిన కూలీలకు డబ్బులు జమ కాకుండా, ఆకు సేకరించని వారికి రూ.50 నుంచి రూ.60వేల వరకు జమ చేశారని కూలీలు ఆరోపించారు. బోనస్ డబ్బుల చెల్లింపులో జరిగిన అవకతవకలపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. అధికారులెవరూ లేకపోవడంతో మూడు గంటల వరకు వేచి చూసి ఇంటికి వెనుదిరిగారు.

కండ్లకు గంతలు, మోకాళ్లపై కూర్చొని నిరసన

- 9వ రోజుకు సమగ్ర శిక్షా ఉద్యోగుల నిరసన



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

క్రమబద్ధీకరించే వరకు తమ ఉద్యమాన్ని కొనసాగిస్తామని విద్యాశాఖ సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ ఉద్యోగులు అన్నారు. తొమ్మిది రోజులుగా నిరసన తెలుపుతున్నా అధికారులు, ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపిస్తు బుధవారం తెలంగాణ చౌక్‌లో కండ్లకు గంతలు కట్టుకొని మోకాళ్లపై కూర్చొని నిరసన తెలిపారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి పడాల రవీందర్ మాట్లాడుతూ.. సీఎం కళ్లు తెరిచి న్యాయం చేయడం కోసం ప్రయత్నం చేయాలన్నారు. వెంటనే విద్యాశాఖ సమగ్ర శిక్షా ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయాలని డిమాండ్ చేశారు. కాగా కలెక్టరేట్ ఎదుట చేపట్టిన వీరి సమ్మెకు శిబిరాన్ని రాజకీయ పార్టీలు, ఉపాధ్యాయ సంఘాలు సందర్శించి సంఘీభావం ప్రకటించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్, ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గణేష్ మహరాజ్, టీయూటీఎఫ్ జిల్లా కార్యదర్శి జలేందర్ రెడ్డి, టీటీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, డీటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్, వకోధార్, టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఆత్రం సుగుణ, పలువురు ఉపాధ్యాయులు మద్దతు తెలిపారు. ప్రభుత్వం వెంటనే వీరి సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష సంఘం నాయకులు ప్రియాంక, మల్లికా, ప్రవీణ్, రాజన్న, వెంకటి, సురేష్, రేణుక, జయశ్రీ, చిరంజీవి, జాదవ్ వినోద్, శ్రీనివాస్, సోమన్న ఉన్నారు.

గురుపూజోత్సవాన్ని సాంప్రదాయంగా కొనసాగిస్తాం

- పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు సుదర్శన్



నవతెలంగాణ-హాజీపూర్

పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఇక నుండి గురుపూజోత్సవాన్ని సాంప్రదాయంగా జరుపుకుంటామని పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు చిలగాని సుదర్శన్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో గల పద్మశాలి సంఘం కార్యాలయంలో మంగళవారం రాత్రి పదవీ విరమణ పొందిన పద్మశాలి ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవిడపు వెంకటేశంతో కలిసి మాట్లాడుతూ పద్మశాలి ముద్దుబిడ్డలైన పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులను ఈ విధంగా సన్మానించుకోవడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. మొట్టమొదటిసారిగా నిర్వహించుకోతలపెట్టిన ఈ కార్యక్రమానికి జిల్లా పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ఉపాధ్యాయులు ఆహ్వానాన్ని మన్నించి కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు. మారుమూల ప్రాంతమైన వేమనపల్లి మండలం కేతనపెల్లికి చెందిన ఉపాధ్యాయుడు 88 సంవత్సరాల వయసులో కూడా వయో భారాన్ని పక్కనపెట్టి మొదటిసారి కుల బాంధవులు జరుపుకుంటున్న కార్యక్రమానికి సతీసమేతంగా వచ్చారని పేర్కొన్నారు. భీమారం మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు గంట్ల మాధవరెడ్డిని కూడా సన్మానించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులు నర్సయ్య, కనకయ్య, ప్రభాకర్, శ్రీనివాస్, పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు చెలిమల్ల అంజయ్య, కోశాధికారి లక్ష్మీనారాయణ, ప్రచార కార్యదర్శి బొద్దుల ఓంప్రకాష్, చిలగాని బొడ్డయ్య, గుండేటి యోగేశ్వర్, నాందేవ్ పాల్గొన్నారు.

గైర్హాజరు కార్మికులకు ఫ్యామిలీ కౌన్సెలింగ్

నస్పూర్ : శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఏరియా జీఎం బి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ఇందారం ఉపరితల గని, ఐకే 1ఏ గని ఉద్యోగులకు బుధవారం ఫ్యామిలీ కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సింగరేణిలో పనిచేస్తూ 2022, 2023లో అత్యధిక గైర్హాజరైన ఉద్యోగులు ఇప్పటి నుండి తప్పనిసరిగా ప్రతినెల 20 మస్టర్లు చేయాలన్నారు. సింగరేణి సంస్థలో ఉద్యోగం దొరకడం అదృష్టమని, ఉద్యోగులందరూ ఇప్పటి నుండైనా హాజరు శాతాన్ని పెంచుకోవాలని కోరారు. సింగరేణి సంస్థ అందిస్తున్న మౌలిక సదుపాయాలు బయట ఎక్కడ కూడా ఏ ప్రభుత్వ సంస్థ అందించడం లేదని, ప్రతి ఒక్కరూ దానిని దృష్టిలో ఉంచుకొని హాజరు కావాల్సిందిగా కోరారు. బుధవారం జరిగిన కౌన్సెలింగ్‌కు 42 మంది ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులతో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఉపాధ్యక్షులు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, సేవా అధ్యక్షురాలు రాధాకుమారి సంజీవరెడ్డి, ఎస్ఓ టూ జీఎం కె రఘుకుమార్, ఇందారం ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీనివాస్, డీజీఎం (ప)పి అరవిందరావు, డీవై సీఎంఓ డాక్టర్ పి రమేష్‌బాబు, డీవైపీఎంలు రాజేశ్వర్‌రావు, రాజేష్, సీనియర్ పీఓలు పి కాంతారావు, ప్రకాష్‌రావు, గని సంక్షేమ అధికారి అజ్మీర రమేష్, సేవ కార్యదర్శి కొట్టే జ్యోతి పాల్గొన్నారు.

రికార్డులు, ప్లాన్లు తనిఖీ

నస్పూర్ : శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే 6 గనిలో బుధవారం డిడిఎంఎస్(మీనింగ్) అధికారులు కె. ప్రేమ్‌కుమార్, డిడిఎంఎస్(మైనింగ్) గనిలోని మైనింగ్, సర్వే విభాగానికి సంబంధించిన అన్ని రికార్డులను, ప్లాన్లను తనిఖీ చేశారు. అనంతరం భూగర్భ గనిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌కె5,6 గ్రూప్ ఏజెంట్ ఏవి రెడ్డి, ఆర్‌కే-6 గని మేనేజర్ తిరుపతి, రక్షణ అధికారి కాదసి శ్రీనివాస్, ఆర్‌కె5,6 గ్రూప్ ఇంజనీర్ వీరన్న, డిప్యూటీ మేనేజర్ మర్రి కొమరయ్య, పిట్ ఇంజనీర్ శ్యామ్‌కుమార్, ఇంజనీర్ ఆర్.మహేష్, సర్వే ఆఫీసర్, వర్క్‌మెన్ ఇన్స్‌పెక్టర్ సహదేవ్, ప్రసాద్ వర్మ పాల్గొన్నారు.

పోయిన బ్యాగు అప్పగింత

కాగజ్‌నగర్ రూరల్ : బాబాసాగర్ గ్రామానికి చెందిన విద్యార్థి శ్రీశైలం తన బ్యాగును బుధవారం ఈజ్‌గాం నుండి కాగజ్‌నగర్ వెళ్లే దారిలో పోగొట్టుకున్నాడు. బ్యాగు మర్తిడి గ్రామానికి చెందిన దుర్గం ప్రవీణ్, గొర్లపల్లి విట్టల్‌కు దొరకగా ఈజ్‌గాం పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు. ఎస్సై రామన్ కుమార్ విచారించి శ్రీశైలంను పిలిచి బ్యాగును అప్పగించారు. నిజాయితీగా బ్యాగును అప్పగించిన దుర్గం ప్రవీణ్, గొల్లపల్లి విట్టల్‌ను ఎస్సై అభినందించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ భషీరుద్దీన్ పాల్గొన్నారు.

సమగ్ర సమస్య జఠిలం..!

- పరిష్కారం చూపాలని ఉద్యోగుల విన్నపం
- పది రోజులుగా వివిధ రూపాల్లో నిరసనలు
- క్రమబద్ధీకరణ..టైం స్కేల్ అమలుకు డిమాండ్
- నిలిచిపోయిన సేవలు.. బోధనకు అవరోధం
- స్పందించకుంటే 11 నుంచి నిరవధిక సమ్మెకు

విద్యావ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్య జఠిలంగా మారుతోంది. తమ సమస్య పరిష్కరించాలని స్పష్టం చేస్తూ పది రోజులుగా నిరసన దీక్షలు చేపడుతున్నారు. చాలీచాలని వేతనాలతో ఏండ్లుగా పనిచేస్తూ తెలంగాణ ఉద్యమంలో భాగస్వాములైన తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించడంతో పాటు టైం స్కేల్‌ను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించాలని వివిధ రూపాల్లో నిరసన తెలుపుతున్నారు. కొన్ని విభాగాల ఉద్యోగులు పూర్తిగా విధులు బహిష్కరించి నిరసన తెలుపుతుండగా.. కేజీబీవీ ఉపాధ్యాయులు 50శాతం చొప్పున ఈ పోరాటంలో పాల్గొంటున్నారు. ఏండ్లుగా ఉద్యమిస్తున్నప్పటికీ ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని.. తాజాగా ముఖ్యమంత్రి కేసీఆర్ స్పందించి తమ సమస్యకు పరిష్కారం చూపించాలని కోరుతున్నారు. లేనిపక్షంలో ఈ నెల 11వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా శాశ్వత నిరవధిక సమ్మెకు వెళ్తామని సమగ్ర శిక్షా ఉద్యోగులు చెబుతున్నారు.



నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

విద్యా వ్యవస్థలో కీలకమైన సమగ్ర శిక్షా ఉద్యోగులది కీలకపాత్ర. జిల్లా విద్యాశాఖ పరిధిలో కాంట్రాక్టు పద్ధతిన నియమితులైన ఈ ఉద్యోగులు ఏండ్లుగా చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నారు. రాత పరీక్ష..మెరిట్ ఆధారంగా ఎంపికైన వీరు విద్యాశాఖ పనిలో కీలక విభాగాల్లో పనిచేస్తున్నారు. సీఆర్‌పీలు, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, సీసీఓలు, ఐఈఆర్‌పీలు, మెసెంజర్లు, డీపీఓతో పాటు కేజీబీవీల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరూ సమగ్ర శిక్షా పరిధిలోకే వస్తారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్న తమకు చాలా తక్కువ వేతనాలు అందుకోవడంతో ఏండ్లుగా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పనికి తగిన వేతనం రావడం లేదని ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలని కోరుతూ నిరసన బాటపట్టారు. పేద విద్యార్థులకు సేవలందిస్తున్న తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని, టైం స్కేల్ అమలు చేయాలని, జీవిత, ఆరోగ్య బీమా రూ.10లక్షల చొప్పున చెల్లించాలని, విద్యాశాఖ సంబంధించిన అన్ని నోటిఫికేషన్లు(టీఆర్‌టీ, గురుకులాలు తదితర) అన్నింటిలో 30శాతం వెయిటేజీ కల్పించాలని, మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు రూ.10లక్షల పరిహారం అందజేయాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

స్పందించకుంటే సమ్మెకు..!

రాష్ట్రంలో 22వేల మంది పనిచేస్తుండగా.. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 672మంది ఉద్యోగులు విధులు నిర్వర్తిస్తున్నారు. ఏండ్లుగా పనిచేస్తున్న తమకు వేతనాలు పెంచడంలేదని.. ఉద్యోగాలు క్రమబద్ధీకరించడం లేదనే కారణంగా గత పది రోజులుగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఫలితంగా ఎంఈఓ కార్యాలయాలు, క్లస్టర్ల పరిధిలో రోజువారీ నమోదు చేయనున్న రికార్డులు, కార్యకలాపాలు పూర్తిగా నిలిచిపోయాయి. కస్తూర్బాగాంధీ విద్యాలయాల్లోనూ రోజువారీగా 50శాతం మంది సీఆర్‌పీలు హాజరవుతుండటం కారణంగా బోధనకు అవరోధాలు ఏర్పడుతున్నాయి. వీరి నిరసనపై ప్రభుత్వం స్పందించకపోవడంతో విద్యాశాఖ కార్యకలాపాలకు ఆటంకాలు ఏర్పడుతున్నాయి. వీరికి పలు రాజకీయ పార్టీలతో పాటు ఉపాధ్యాయ సంఘాలు మద్దతు తెలుపుతున్నాయి. ప్రభుత్వం ఈ నెల 10వ తేదీ వరకు స్పందించకుంటే 11వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా 22వేల మంది ఉద్యోగులు పూర్తిగా విధులు బహిష్కరించి నిరవధిక దీక్షలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు.

పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం : పడాల రవీందర్, సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి



సమగ్ర శిక్షా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాము. విద్యాశాఖ, ఆర్థికశాఖ మంత్రులతో పాటు ముఖ్యమంత్రికి కూడా సమస్య విన్నవించాం. సుమారు 100సార్లు ప్రభుత్వంతో సంప్రదింపులు జరిగాయి. అయినా సమస్యలు పరిష్కారం కావడం లేదు. అందుకే నిరవధిక దీక్షలు చేపడుతున్నాం. ప్రభుత్వం స్పందించకుంటే ఈ నెల 11తేదీ నుంచి శాశ్వత సమ్మెకు వెళ్తామని ఇది వరకే ఎస్‌పీడీకి నోటీసు అందించాం. ప్రభుత్వం వెంటనే సమస్యపై దృష్టిసారించాలి.



ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేయాలి : ప్రకాష్, సమగ్ర శిక్షా ఉద్యోగి, ఆదిలాబాద్

సమగ్ర శిక్షా అభియాన్‌లో గత 18ఏండ్లుగా విధులు నిర్వర్తిస్తున్నాం. చాలీచాలని వేతనంతో కుటుంబాలను నెట్టుకురావాల్సి వస్తోంది. టైం స్కేల్ కూడా అమలు కావడం లేదు. దీంతో తాము తీవ్రంగా నష్టపోవాల్సి వస్తోంది. తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించడంతో పాటు డిమాండ్లన్నింటినీ నెరవేర్చాలి. లేనిపక్షంలో నిరసన కొనసాగిస్తాం.

ఎన్నికల వేళ..చేరికల సందడి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని, ఇంటింటికి సంక్షేమ పథకాల ఫలాలను అందిస్తూ నిరుపేదల అభ్యున్నతికి పాటుపడుతున్నామని ఎమ్మెల్యే జోగు రామన్న స్పష్టం చేశారు. పట్టణంలోని కేఆర్కే కాలనీలో బుధవారం ఏర్పాటు చేసిన పార్టీ చేరికల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మక్కా మసీద్ కమిటీ సభ్యులతో కలిసి 18 లక్షలతో ఏర్పాటు చేసిన స్టడీ బిల్డింగ్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన చేరికల కార్యక్రమంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు, యువకులు పెద్ద ఎత్తున గులాబీ గూటికి చేరగా వారికి కండువాలు కప్పి సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ హయంలో ప్రజా సంక్షేమాన్ని విస్మరించి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని అన్నారు. సీఎం కెసిఆర్ నాయకత్వంలో తొమ్మిదేళ్ల కాలంలోనే తెలంగాణ అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించిందని పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళా సంక్షేమానికి ప్రాధాన్యతను ఇస్తూ దేశంలో ఎక్కడాలేని విధంగా పథకాలకు శ్రీకారం చుట్టిన విషయాన్ని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో బూటకపు హామీలు, అసత్య ప్రచారాలతో ప్రతిపక్ష పార్టీలు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నాయని, ఎన్నికల్లో వారికి ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ, గ్రంథాలయ చైర్మన్‌లు అడ్డి భోజారెడ్డి, రౌత్ మనోహర్, మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని, పార్టీ పట్టణ అధ్యక్షులు అలాల్ అజయ్, కౌన్సిలర్ అంజుబాయి, నాయకులు ఆనంద్, ఎజాజ్, స్వరూపరాణి, మమత, సలీం పాషా, పర్వీన్, ఆశన్న పాల్గొన్నారు.



పాయల్ శంకర్ సమక్షంలో బీజేపీలో చేరికలు

రెండు మూడు నెలల్లో బీఆర్ఎస్ పార్టీ కనపడకుండాపోతుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ అన్నారు. బుధవారం జైనథ్ మండలంలోని కౌట గ్రామ బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బీజేపీలోకి చేరారు. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఆదిలాబాద్ ప్రజలను అడుగడుగునా జోగు రామన్న మోసం చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో కౌట గ్రామ సర్పంచ్ విజయ్, సంతోష్, రాందాస్, వెంకన్న ముకుంద్‌రావు, వెంకటి, విజయ్, కిరణ్, సూర్య పాల్గొన్నారు.

కంది సమక్షంలో కాంగ్రెస్‌లోకి మహిళలు

తనపై ఎన్ని కుట్రలు చేసినా జోగు రామన్న ముందు తలవంచే ప్రసక్తే లేదని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కంది శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని మహిళా కాంగ్రెస్ నాయకురాలు మీరాబాయి ఆధ్వర్యంలో మహాలక్ష్మీవాడ నుండి మహిళలు కంది కార్యాలయానికి తరలివచ్చారు. వారందరికి స్వాగతం పలికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఆడపడుచులకు ప్రెషర్ కుక్కర్‌లు ఇవ్వాలని తలపిస్తే జోగు రామన్న తన అధికారాన్ని అడ్డం పెట్టుకొని వాటిని అడ్డుకున్నారన్నారు.

13న చలో విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం

నవతెలంగాణ - హాజీపూర్

13న చలో విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రంజిత్ కుమార్ అన్నారు. తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మిక సంఘం (సీఐటీయూ) ఆధ్వర్యంలో బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారికి ధర్నా నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు దాసరి రాజేశ్వరి, రంజిత్‌కుమార్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. పెంచిన వేతనాలు ప్రభుత్వం నెలలు గడిచినా చెల్లించట్లేదన్నారు. వెంటనే పెంచిన వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ ఛార్జీలు పెంచి, కోడిగుడ్లను ప్రభుత్వం ఉచితంగా అందించాలన్నారు. హెల్త్ కార్డులు ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని వంట పాత్రలు ఉచితంగా అందించాలని కోరారు. కార్యక్రమంలో లక్ష్మి, అంజలి, కళావతి, రఫియా, పద్మ, మానస, విజయ, నైమున్నిసా పాల్గొన్నారు.



మందమర్రి అభివృద్ధి మర్చిన బాల్క సుమన్

- కాంగ్రెస్ నాయకుడు రాజారమేష్



నవతెలంగాణ-మందమర్రి

మందమర్రి పట్టణానికి మున్సిపల్ ఎన్నికలు నిర్వహించి అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చి ఎమ్మెల్యే బాల్క సుమన్ మర్చిపోయారని కాంగ్రెస్ నాయకులు డాక్టర్ రాజా రమేష్ అన్నారు. బుధవారం 2వ వార్డులో ప్రజలు రాజా రమేష్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే బాల్క సుమన్ స్థానికేతరుడని, చెన్నూరు టూరిస్ట్ ప్రదేశంగా మారిందని విమర్శించారు. నియోజకవర్గ పరిధిలో రెండు భవనాలు నిర్మించుకొని నెలకు రెండు రోజులు రెండు బంగ్లాలో ఉండి వెళ్తున్నారని పేర్కొన్నారు. గత ఎన్నికల సమయంలో తనకు ఓటు వేసి గెలిపిస్తే మున్సిపల్ ఎన్నికలు నిర్వహించి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని, ఎన్నికలు సమీపిస్తున్నందున అభివృద్ధిపై సుమన్ మాట్లాడటం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. ఆత్మ గౌరవం కోసం సాధించుకున్న తెలంగాణలో ఆత్మాభిమానం కోల్పోవాల్సి వస్తుందని, ఓటమిని ముందే గుర్తించిన సుమన్ మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేసేందుకు గ్రామాల్లో పది మందిని పోగు చేసి ఏకగ్రీవ తీర్మానాలు చేస్తూ మేకపోతు గాంభీర్యాని ప్రదర్శిస్తున్నారని తెలిపారు. అదే పని కాంగ్రెస్ చేయాలనుకుంటే వేల మందితో ఏకగ్రీవ తీర్మానాలు చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కడారి జీవన్, యూత్ కాంగ్రెస్ నాయకులు హరీష్ పొన్నం, రాజు కుమార్, తిరుపతి, శేఖర్, మహిళలు రజిత, కవిత, రాజమ్మ పోసక్క పాల్గొన్నారు.

ఓబి ఉత్పత్తి లక్ష్యాలు చేరుకోవాలి : డైరెక్టర్లు



నవతెలంగాణ-నస్పూర్

2023-24 ఆర్థిక సంవత్సరానికి శ్రీరాంపూర్, ఇందారం ఉపరితల గనిలలో ఓవర్ బర్డెన్ ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవాలని డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికే శ్రీనివాస్, డైరెక్టర్ ప్రాజెక్ట్స్, ప్లానింగ్ జీ. వెంకటేశ్వరరెడ్డి అన్నారు. బుధవారం వీడియో కాన్ఫరెన్స్‌లో శ్రీరాంపూర్ ఏరియా జీఎం సంజీవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గనులలో ఎంత ఎక్కువ ఓబి తీస్తే అంత ఎక్కువ బొగ్గు ఉత్పత్తి చేయడానికి అవకాశం ఉందని, ఈ ఆర్థిక సంవత్సర లక్ష్యాలను సాధించడానికి ప్రణాళికలు వేసుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. అలాగే రక్షణతో కూడిన ఉత్పత్తి ఉత్పాదకత సాధించడం లక్ష్యంగా ముందుకు వెళ్లాలని, శ్రీరాంపూర్, ఇందారం ఉపరితల గనిలో ఓబి కాంట్రాక్టు కంపెనీ వారితో మాట్లాడి రక్షణతో కూడిన ఓబీ ఉత్పత్తి సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు శ్రీరాంపూర్, ఇందారం గనిలో రోజువారీ ఓబీ ఎంతవరకు తీస్తున్నారని జనరల్ మేనేజర్‌ను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఇందారం ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీనివాస్, డీజీఎం ఐఈడీ చిరంజీవులు, ఐటీ సీనియర్ ప్రోగ్రామర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రయివేట్ పాఠశాల సందర్శన



నవతెలంగాణ-వేమనపల్లి

మండలంలోని గొర్లపల్లి గ్రామంలో గల శ్రీవాల్మీకి ప్రైవేట్ పాఠశాలను రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జాతీయ మానవ హక్కుల మండలి జిల్లా అధ్యక్షులు గుగులోత్ బాలాజీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ పత్రిక మాధ్యమాలలో వచ్చిన కథనాలను దృష్టిలో ఉంచుకుని పాఠశాలను పరిశీలించినట్లు తెలిపారు. పాఠశాలలో కనీస సౌకర్యాలు కూడా లేవన్నారు. ఫీజులకు రసీదులు కూడా ఇవ్వడం లేదని, కూర్చోవడానికి ఆఫీస్ రూమ్ కూడా లేదన్నారు. అర్హత కలిగిన ఉధ్యాయులు కూడా లేరని తెలిసిందన్నారు. ప్రభుత్వ స్థలంలో నిర్మించిన పాఠశాలకు అనుమతులు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. అనేక సమస్యలతో పాఠశాల నిర్వహిస్తున్న విద్యాశాఖ అధికారులు పట్టింకోవడం లేదన్నారు. సేకరించిన విషయాలను రాష్ట్ర కమిటీతో చర్చించి విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు బొల్లంపల్లి నాగరాజ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్, జిల్లా లీగల్ అడ్వైజర్ భూక్యా సంతోష్, జిల్లా ఉపాధ్యక్షుడు సందీప్ కుమార్, చెన్నూర్ ఇయోజకవర్గ ఇన్‌ఛార్జి పుట్ట రాజేందర్, జిల్లా నాయకులు బల్ల శ్రీనివాస్, వినోద్‌కుమార్, ప్రభాత్, రమేష్ పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ మృతికి సంతాపం

కాసిపేట: కాసిపేట మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బన్న ఆశాలు ఆకస్మికంగా మృతి చెందడం బాధాకరమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బిజెపి బెల్లంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి కొయ్యల ఏమాజి తెలిపారు. బుధవారం కుటుంబ సభ్యులు నిర్వహించిన సంతాప సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏమాజి మాట్లాడుతూ ఆశాలు 20సంవత్సరాలు ఏకధాటిగా సర్పంచ్‌గా ఎన్నికై ప్రజా సేవ చేశారని కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు అజ్మీరా శ్రీనివాస్, శ్రావణ్ కుమార్, సత్యనారాయణరెడ్డి, పెద్దపల్లి శంకర్, పోషం, వివిధ పార్టీలు నాయకులు పాల్గొన్నారు.

శిక్షణ పొందిన వారికి నేడు రాత పరీక్ష

నస్పూర్ : శ్రీరాంపూర్ ఏరియాలో సింగరేణి సేవా సమితి ద్వారా 2022-23 ఆర్థిక సంవత్సరంలో వృత్తిశిక్షణ కోర్సులలో శిక్షణ పొందిన 393 మంది మహిళలకు శుక్రవారం ఉదయం 10 గంటలకు నస్పూర్ కాలనీలో, 11 గంటలకు శ్రీరాంపూర్ కాలనీలో రాత పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జీఎం బి సంజీవరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా టైలరింగ్, జ్యూట్ బ్యాగ్ మేకింగ్, బ్యూటీషియన్, మగ్గం వర్క్‌లో శిక్షణ పొందిన 393 మంది మహిళలు, యువతులు పరీక్షలకు హాజరు కావాలని కోరారు.

14న హిందీ భాషా దినోత్సవం

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్



జిల్లా కేంద్రంలో ఈ నెల 14న జాతీయ హిందీ భాషా దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు హిందీ భాష సేవా సమితి జిల్లా అధ్యక్షులు సుకుమార్ పేట్కులే తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. కార్యక్రమ విజయవంతం కోసం ఈ నెల 7న గురువారం సన్నాహక సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. హిందీ భాష సేవా సమితి కార్యవర్గ సభ్యులతో పాటు జిల్లాలోని హిందీ ఉపాధ్యాయులు అందరూ తప్పనిసరిగా హాజరై అమూల్యమైన సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. సమావేశంలో హిందీ ఉపాధ్యాయులు సాంబన్న షెండే, చంద్రశేఖర్ అంబేకర్, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత భాస్కర్ ప్రధాన్ పాల్గొన్నారు.

వైద్య విద్యార్థికి ఘన సన్మానం

నవతెలంగాణ-ముధోల్



మండల కేంద్రానికి చెందిన గంగాదరోళ్ల చంద్రకళ, ముత్తన్న కుమార్తె గంగోత్రి ఎంబిబిఎస్ సీట్ సాధించడంతో విద్యార్థినికి బుధవారం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజేందర్, తాలుకా మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు రోల్ల రమేష్, గడ్డం సుభాష్, విడిసి అధ్యక్షులు గుంజల నారాయణ, సాయినాథ్, సతీష్ సంగోళ్ల పోతన్న, సాయినాథ్, లవన్ ప్రవీణ్, శంకర్, జీవన్, గోసుల రాజు, భూషణ్ పాల్గొన్నారు.

ధరలు తగ్గించి, ఉద్యోగావకాశాలు కల్పించాలి



నవతెలంగాణ-నార్నూర్

పెరిగిన నిత్యావసర సరుకుల ధరలను తగ్గించి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరుతూ సీపీఐ(ఎం) మండల నాయకులు గేడం సెడ్మ, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సక్కు ఆధ్వర్యంలో బుధవారం గాదిగూడ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పనులను కుదించడంతో కూలీల బతుకులు దుర్భరమయ్యాయని తెలిపారు. బిజెపి ప్రభుత్వం సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఒక వైపు పేదలపై భారాలు వేస్తూ ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేస్తోందన్నారు. మరోవైపు కార్పొరేట్లు, పెట్టుబడిదారులకు లక్షల కోట్లు రాయితీ ఇస్తూ రాష్ట్రాల హక్కులను హరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 1 నుండి 7 వరకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి కొట్నాక్ సక్కు, కుంర విలాష్, కొడప ఇస్రు ఉన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేం



నవతెలంగాణ-బోథ్

తెలంగాణ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణకు చేసిన సేవలను మరువలేమని ఎమ్మెల్యే రాథోడ్ బాబురావు, బీఆర్ఎస్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ అన్నారు. మండలంలోని ధన్నూర్-బి గ్రామంలో లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ రాష్ట్రం కోసం చేసిన పోరాటం యావత్ తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిపోయిందన్నారు. ప్రజలందరూ ఆయన చూపిన మార్గంలో నడవాలని తెలిపారు. విగ్రహ దాత ఎంపీపీ తుల శ్రీనివాస్‌ను పద్మశాలి సంఘం తరుపున అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగాధర్, జెడ్పీటీసీ డా.సంధ్యారాణి ప్రసాద్, కన్వీనర్ నారాయరెడ్డి, ఇచ్చోడ ఎంపీపీ ప్రీతంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రుక్మన్ సింగ్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, పీఏసీఎస్ ఛైర్మన్ కదం ప్రశాంత్, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షురాలు అశమ్మ, మండల సంఘం అధ్యక్షుడు సదాశివ్, గ్రామ సంఘం అధ్యక్షుడు సామల సంతోష్, యూత్ అధ్యక్షుడు ప్రశాంత్ పాల్గొన్నారు.

ఎన్నికల సమయంలో చెక్‌పోస్టులు కీలకం

- సమాచార వ్యవస్థను పటిష్టం చేయాలి
- పోలీస్ అధికారులు సమావేశంలో అంతర్ జిల్లా ఎస్పీలు



నవతెలంగాణ-ఉట్నూర్

రానున్న సాధారణ ఎన్నికల సమయంలో చెక్‌పోస్టులు కీలక పాత్ర పోషిస్తాయని ఆదిలాబాద్, ఆసిఫాబాద్ జిల్లాల ఎస్పీలు ఉదయ్ కుమార్‌రెడ్డి, సురేష్ కుమార్ అన్నారు. ఎన్నికల నేపథ్యంలో అంతర్ జిల్లా పోలీసు అధికారుల సమావేశం బుధవారం ఉట్నూర్‌లోని కేబీ ప్రాంగణంలోని పీఎమ్మార్సీలో నిర్వహించారు. ఆదిలాబాద్ జిల్లాఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, నిర్మల్ జిల్లా అదనపు ఎస్పీ వీరన్న, ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ ముందస్తుగా ఎన్నికల సమయంలో జిల్లాల పోలీసు అధికారుల మధ్య సఖ్యత పెంచేలా అంతర్ జిల్లా పోలీస్ అధికారుల సమావేశం నిర్వహించి పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఆదిలాబాద్,నిర్మల్, ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ ఉన్నతధికారులు, బోర్డర్ పోలీస్ స్టేషన్ అధికారులు హజరు కాగా వారికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న సాధారణ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, ఎటువంటి చిన్న అవాంఛనీయ సంఘటన జరగకుండా ఎన్నికలు సజావుగా జరిగేల పోలీస్ శాఖ కసరత్తు ప్రారంభించిందన్నారు. అందులో భాగంగానే ఉట్నూర్ కేంద్రంగా అంతర్ ఉమ్మడి జిల్లా పోలీసు అధికారులతో సమావేశం ఏర్పాటు చేశామన్నారు. ఆదిలాబాద్ సరిహద్దు కలిగిన పోలీస్ స్టేషన్ అధికారులకు రానున్న ఎన్నికల దష్ట్యా, జిల్లాల పోలీస్ అధికారుల మధ్య సంబంధాలు మెరుగుపరచడం, సమాచార వ్యవస్థను పటిష్టం చేయడానికి అవసరమైన చర్యలు, మార్గదర్శకాలను సిద్ధం చేసుకోవాలన్నారు. జిల్లాకు అక్రమ మార్గాలలో అనుమతులు లేని వాటిని అరికట్టేల అంతర జిల్లా, రాష్ట్ర చెక్‌పోస్టులు ఉపయోగ పడతాయని, చెక్ పోస్టుల్లో తీసుకోవల్సిన చర్యలు, ఇతర శాఖల సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు. ఎన్నిక సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రతి చెక్‌పోస్ట్ వద్ద నిరంతర సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, సంఘటన స్థలానికి తక్షణమే చేరుకునే విధంగా నిరంతరం అప్రమత్తతో ఉండాలన్నారు. మండలంలోని ప్రతి గ్రామాన్ని సందర్శించి ప్రజలతో మంచి సత్సంబంధాలు పెంపొందించుకుంటూ సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకోవాలన్నారు. ఎన్నికల నియమావళి వచ్చిన తర్వాత తీసుకోవాల్సిన చర్యలపై సిబ్బందితో చర్చించారు. అక్రమ మార్గంలో మద్యం, డబ్బులు, గంజాయి, రాజకీయంగా లబ్ధిపొందే ఎటువంటి వస్తువులను ఇతర అసాంఘిక కార్యకలాపాలు జిల్లాలో రానివ్వకుండా నిరంతరం పర్యవేక్షిస్తుండాలన్నారు. మారుమూల గ్రామాల్లో నిరంతరం అధికారులు సందర్శిస్తూ మావోయిస్టుల ప్రాబల్యం లేకుండా చూడాలని, ధాబాలలో ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయాలన్నారు. ఆ పరిసర ప్రాంతాలలో అంతర్రాష్ట్ర దొంగలు, వ్యభిచారం, బహిరంగ మద్యం సేవించడం లాంటి కార్యక్రమాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలలో సోషల్ మీడియాపై ఒక ప్రత్యేక బందాన్ని ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షిస్తుండాలని, ఎన్నికలపై ఎటువంటి అసత్య ప్రచారాలు, ఫేక్ మెసేజ్‌లను పంపించే వ్యక్తులను వెనువెంటనే అరెస్టు చేయాలన్నారు. నిజాయితీగా విధులను నిర్వర్తించినప్పుడే ఎటువంటి సమస్యలు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలను పూర్తి చేయవచ్చని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఉట్నూర్ డీఎస్పీ సీహెచ్. నాగేందర్, ఆదిలాబాద్ డీఎస్పీ వి. ఉమేందర్, డీఆర్ఆర్బీ అండ్ ఎలక్షన్ సెల్ డీఎస్పీ సీహెచ్ శ్రీనివాస్, నిర్మల్, ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ డీఎస్పీలు ఏ.గంగారెడ్డి, కే.శ్రీనివాస్, కరుణాకర్ పాల్గొన్నారు.

ఎస్సై వేధిస్తున్నాడని ఫిర్యాదు

నవతెలంగాణ-ఖానాపూర్



తనపై దాడి జరిగిన ఘనటలో కడెం పోలీసులు పలువురిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారని, కానీ అప్పటి నుంచి ఎస్సై వేధింపులకు పాల్పడుతున్నాడని మండలంలోని లక్ష్మీసాగర్ గ్రామానికి చెందిన సపావత్ దేవేందర్ ఆరోపించారు. బుధవారం ప్రెస్‌భవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అంబేద్కర్ సంఘం నాయకులతో కలిసి మాట్లాడారు. మే నెలలో జేసీబీతో భూమిలో పనులు జరుగుతున్న విషయాన్ని అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చాననే అనుమానంతో తనపై మల్లేష్‌తో పాటు మరో ఇద్దరు దాడి చేశారన్నారు. ఈ విషయంపై కడెం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అట్రాసిటీ నమోదు చేశారన్నారు. అదే రోజు తనతో పాటు సొదరునిపా కూడా ఫిర్యాదు వచ్చిందని స్టేషన్‌కు రావాలని ఎస్సై భయభ్రంతులకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. ఈ విషయంలో నిర్మల్ డీఎస్పీకి ఫిర్యాదు చేయడంజరిగిందన్నారు. ఖానాపూర్ సీఐ కార్యాలయంలో ఫిర్యాదు చేయడానికి ఆయన అందుబాటులో లేకపోవడంతో కార్యాలయంలో అందించామన్నారు. పోలీసు ఉన్నతాధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని, తనపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇందులో అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు నవీన్, రాజ్ కుమార్, గ్రామస్తులు రవీందర్, బాల్ సింగ్, గంగేష్, రాజు, రాజేష్, గణేష్, శ్రీనివాస్, రాజన్న, నర్సయ్య అంజన్న, చిన్న రాజన్న, మోతి రాజన్న తదితరులున్నారు. ఈ విషయమై కడెం ఎస్సై రాజును వివరణ కోరగా నాలుగు నెలల క్రితమే మల్లేష్‌పై అట్రాసిటీ కేసు నమోదు చేశామని తెలిపారు. ఇరువురిపై ఉన్న కేసులకు సంబంధించి రాజీ కోసం పిచామన్నారు. కానీ తనపై అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారని, చట్ట పరంగానే చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

కుమురం భీం చౌరస్తాలో సెల్ టవర్ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-ఖానాపూర్‌టౌన్

పట్టణంలో సిగ్నల్ రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సెల్ టవర్ ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. బుదవారం తహసీల్దార్‌కు వినతి పత్రం అందించి సమస్యలను విన్నవించారు. యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మడిగెల అనిల్ కుమార్ మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటైన డబుల్ బెడ్ రూం ఇండ్లలో నివాసం ఉంటున్న వారికి సిగ్నల్ లేక ఎలాంటి సమాచారం అందడం లేదన్నారు. పట్టణానికి 3కీ.మీ దూరంలో ఉన్న అక్కడి ప్రజలకు ఏదైన అనారోగ్య సమస్య వచ్చిన ఫోన్ పని చేయక 108, 100 సమాచారం ఇచ్చే అవకాశం లేక ఇబ్బంది పడుతున్నారన్నారు. అధికారులు స్పంధించి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈయన వెంట వంశీ, షారుక్, తరుణ్ ఉన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

నవతెలంగాణ-నార్నూర్



పేద వర్గాల అభ్యున్నతియే ప్రభుత్వ లక్ష్యమని జడ్పీ చైర్మెన్ జనార్ధన్ రాథోడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 48 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పేదింటి అమ్మాయిల పెళ్ళిళ్ల తల్లిదండ్రులకు భారం కాకూడదనే ఉద్దేశ్యంతో కల్యాణలక్ష్మీ పథకం ప్రవేశ పెట్టారన్నారు. పేదల సంక్షేమం కోసం ఎక్కడా లేని విధంగా తెలంగాణలో అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కనక మోతుబాయి, ఎంపీడీఓ రమేష్, తహసీల్దార్ రాజలింగం, డీటీ అమత్ లాల్, వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎండీ యూనిస్ అక్బానీ, సర్పంచ్ గజానంద్ నాయక్, మండల అధ్యక్షులు మెస్రం హనుమంత్ రావ్, కోఆప్షన్ సభ్యుడు దస్తగిరి, నాయకులు రాథోడ్ సుభాష్, సేక్ హైమాద్, సయ్యద్ ఖాసిం, మాజీ ఎంపీటీసీ రమేష్ రాథోడ్, కనక ప్రభాకర్ పాల్గొన్నారు.

ఫారెస్ట్ పార్క్ పనులను వేగవంతం చేయాలి

- నిర్మల్ కలెక్టర్ వరుణ్‌రెడ్డి



నవతెలంగాణ-ఖానాపూర్

ఫారెస్ట్ పార్కు పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వరుణ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం పట్టణంలోని ఫారెస్ట్ పార్కును ఆయన సందర్శించారు. రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించి రోగులతో మాట్లాడారు. పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటు వైద్య సేవలను అందించాలన్నారు. నూతనంగా మంజూరైన డయాసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేల చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పరిమళ భౌమిక్, ఆర్ఐ రాజేశ్వర్, మున్సిపల్ కమిషనర్, సిబ్బంది పాల్గొన్నారు.

'యువతను మోసం చేసిన బీఆర్ఎస్‌ను ఓడిస్తాం'

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

యువతను మోసం చేస్తున్న బీఆర్ఎస్‌ను రానున్న ఎన్నికల్లో ఓడిస్తామని ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ భాస్కర్ అన్నారు. బుధవారం యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో బీఆర్ఎస్ హఠావో - తెలంగాణ బచావ్ గోడ పత్రికను విడుదల చేశారు. బీఆర్ఎస్ నిరుద్యోగ వ్యతిరేక ప్రభుత్వమని, ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చయడంలో సీఎం కేసీఆర్ విఫలమయ్యారని ఆరోపించారు. రూ.6,753కోట్ల విద్యార్థుల బోధన రుసుములు, ఉపకార వేతన బకాయిలను విడుదల చేయకుండా అలసత్వం వహిస్తున్నారని మండిపడ్డారు. నిరుద్యోగ భతి రూ.3,116/- ఇవ్వకుండా యువతను మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు చంటి, సాయికష్ణ, అర్జున్, లఖన్, పవన్, కష్ణ, కార్తీక్ పాల్గొన్నారు.

చిరు వ్యాపారులకు గొడుగులు పంపిణీ



నవతెలంగాణ-ఖానాపూర్‌టౌన్

పట్టణంలోని వారసంతలో పండ్లు, కూరగాయలు అమ్ముకుంటున్న చిరువ్యాపారులకు బీఆర్ఎస్ అభ్యర్థి జాన్సన్ నాయక్ గొడుగులను పంపిణీ చేశారు. బుధవారం వారసంత జరుగుతున్న క్రమంలో వర్షం పడటంతో జాన్సన్ నాయక్ అక్కడికి చేరుకొని వ్యాపారులకు వాటిని అందజేశారు. చిరువ్యాపారం చేసుకునే మహిళలకు, వృద్ధులకు వర్షం నుంచి తాత్కాలికంగా ఉపశమనం అందించాలనే ఉద్దేశంతో గొడుగులను అందజేసినట్లు తెలిపారు. ఈయన వెంట పార్టీ నాయకులు ఉన్నారు.

12న కౌలు రైతుల సదస్సు విజయవంతం చేయాలి

నవతెలంగాణ-బోథ్

ఈ నెల 12న హైదరాబాద్‌లో నిర్వహించే కౌలు రైతుల సదస్సును విజయవంతం చేయలని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్రన్న అన్నారు. బుధవారం మండలంలోని ధన్నూర్-బీలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌలు రైతులు విత్తనాలు, ఎరువులు తీసుకునే సమయంలో, తర్వాత పంట అమ్ముకునే సమయంలో చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. జిల్లాలోని కౌలు రైతులకు రుణ అర్హత చట్టాన్ని అమలు పరిచి రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రైతులు భీమా, రాజు, అశోక్, రాజేందర్, మల్కన్న, రాములు, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

10న చాకలి ఐలమ్మ వర్ధంతి

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

ఈ నెల 10న వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారికంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అదే రోజు ఉదయం 10.30గం.లకు రిమ్స్ హాస్పిటల్ ఎదుట ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. రజకులు, బీసీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఆలయాల అభివృద్ధికి విశేష కృషి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

సనాతన హిందూ ధర్మ విశిష్టతను చాటి చెప్పేలా ఆలయాల అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. పట్టణంలోని శంకర్‌గుట్టలో నిర్మించనున్న వీరాంజనేయ స్వామి ఆలయ నిర్మాణ పనులను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీలో వీరాంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి స్థానికులు ముందుకు వచ్చి విరాళాలు సేకరించడం అభినందనీయమన్నారు. ఆలయ అభివృద్ధి, నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానని, పనుల నిమిత్తం ఇప్పటికే రూ.5లక్షలు మంజూరు చేశామని తెలిపారు. అవసరమైతే మరో రూ.5లక్షలు అందించేందుకు తగు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జైనథ్ ఎంపీపీ మర్శెట్టి గోవర్ధన్, కౌన్సిలర్లు రఘుపతి, అశోక్ స్వామి, నాయకులు మెట్టు ప్రహ్లాద్, ధమ్మపాల్, దివిటి రాజు, కరుణ పాల్గొన్నారు.

బీజేపీ టికెట్ కోసం జ్యోతిరెడ్డి దరఖాస్తు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చిలుకూరి జ్యోతి రెడ్డి బుధవారం దరఖాస్తు చేసుకున్నారు. హైదరాబాదులోని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఆమె దరఖాస్తులను అందించారు. గతంలో ఆదిలాబాద్ ఎమ్మెల్యేగా పనిచేసిన దివంగత నేత వామన్ రెడ్డికి ఈమె కోడలు. పార్టీ కార్యక్రమాలతో పాటు ప్రజల్లో చురుగ్గా ఉంటున్నారు.

నవతెలంగాణ 3
కుమురంభీం ఆసిఫాబాద్
గురువారం | సెప్టెంబర్ 07, 2023 | www.navatelangana.com

కిశోర అమృతం పంపిణీ



నవతెలంగాణ-పెంచికల్‌పేట్

మండలంలోని పోతపెల్లి గ్రామ పంచాయతీలో గల గుంట్లపేట అంగన్‌వాడీ కేంద్రంలో 14 నుండి 18 సంవత్సరాల వయసు గల పిల్లలకు కిశోర అమృతం ప్యాకెట్లను సర్పంచ్ దాసరి చంద్రమౌళి బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా వచ్చే పోషకాహార పదార్థాలను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త రాజమణి పాల్గొన్నారు.

సరస్వతి శిశు మందిర్‌లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

నవతెలంగాణ ఆసిఫాబాద్



కృష్ణాష్టమిని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని సరస్వతి శిశు మందిర్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. చిన్నారులు కృష్ణుని గోపికల వేషాలతో అలరించగా వేషధారులతో కలిసి జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ సభ్యులు వెంకన్న, రమాదేవి, కృష్ణమాచార్యులు, ప్రధానోపాధ్యాయుడు కోటేశ్వరరావు పాల్గొన్నారు.

తృటిలో తప్పిన ప్రమాదం



నవతెలంగాణ-దహెగాం

మండలంలోని గెర్రె గ్రామంలో ఉలుక(వరిపొట్టు) లోడ్‌తో వెళ్తున్న లారీ విద్యుత్ తీగలు తగలడంతో మూడు విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయి. దీంతో అవి క్రిందపడక వంగడంతోనే పెను ప్రమాదం తప్పింది. వెంటనే గమనించిన పలువురు విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో విద్యుత్ సరఫరాను నిలిపివేసి లారీని ప్రక్కకు పెట్టేశారు. అప్పటికే అనేక ఇండ్లకు సంబంధించిన సర్వీసు వైర్లు తెగిపోయినట్టు స్థానికులు పేర్కొన్నారు. ఎవరికి ఎలాంటి నష్టం జరగకపోవడంతో ప్రమాదం తృటిలో తప్పింది.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-రెబ్బెన

వీఓఏల వేతనాల పెంపును హర్షిస్తూ వీఓఏల ఆధ్వర్యంలో బుధవారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. దీనికి జెడ్పీటీసీ వేముర్ల సంతోష్, ఎంపీటీసీ పెసరు మధునయ్య, సర్పంచ్ బొమ్మినేని అహల్యాదేవి, పులికుంట సర్పంచ్ బుర్స పోచమల్లు, గౌతమి మండల సమాఖ్య అధ్యక్షురాలు వేముర్ల అమృత, డీఆర్‌డీఓ ఈపీఎం యశోద హాజరయ్యారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు గజ్జెల్లి భీమేష్ మాట్లాడుతూ వీఓఏలకు వేతనాలు పెంచుతూ నిర్ణయం తీసుకున్నందుకు సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రస్తుతం వీఓఏలకు గౌరవ వేతనం రూ.3900 చెల్లిస్తున్నారని, దానిని రూ.5వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారని తెలియజేశారు. ప్రస్తుతం గ్రామ సమాఖ్య నుండి రూ.రెండు వేలు చెల్లిస్తుండగా ఇక నుండి రూ.మూడు వేల చొప్పున చెల్లిస్తున్నట్టు, మొత్తం కలిపి గౌరవ వేతనం రూ.ఎనిమిది వేలుగా చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం సంతోషకరమన్నారు. వీటితో పాటు వీఓఏలకు డ్రెస్ కోడ్, ఐడీకార్డులు, జీవిత బీమా సౌకర్యం, రెన్యూవల్ పద్ధతిని మూడు నెలల నుండి ఒక సంవత్సరానికి పెంచుతూ ఆదేశాలు జారీ చేసినందుకు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి డోంగ్రి తిరుపతి, ఏపీఎం రాజ్‌కుమార్, మండల కమిటీ వీఓఏలు కృష్ణ, లింగన్న, శంకర్, పరమేష్, ప్రకాష్, రజిత, సురేఖ, కవిత, శ్రీనివాస్, రవి, వెంకటేష్, రాజేశ్వరి, నసీమా పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పకడ్బందీగా చేపట్టాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

నియోజకవర్గంలో వివిధ నిధుల ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనులు పకడ్బందీగా చేయాలని ఎమ్మెల్యే ఆత్రం సక్కు అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మల్లికార్జున్ తో కలిసి డిఎంఎఫ్టి, సిఎస్ఆర్, ఎస్డిఎఫ్, సిడిపి, ఎంజిఎన్‌ఆర్‌ఈజీఎస్ పనులపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో జరుగుతున్న వివిధ రకాల పనులను పకడ్బందీగా చేయాలన్నారు. ప్రభుత్వ ప్రతిష్ట పెంచేలా పనులు ఉండాలని సూచించారు. పనుల గుర్తింపులో అధికారులు అవసరాన్ని ప్రాతిపదికగా తీసుకోవాలన్నారు. గ్రామస్థాయిలో ప్రజా ప్రతినిధులు పనుల గుర్తింపులో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. నిర్దేశించిన సమయంలోపు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈఈ రామ్మోహనరావు, డిఈ కష్ణ, జెఈ రామ్ కిరణ్, స్టీవెన్, ఎంపిటిసిలు, సర్పంచులు పాల్గొన్నారు.

ప్రజాభిప్రాయ సేకరణను అడ్డుకుంటాం

నవతెలంగాణ-రెబ్బెన



ఈ నెల 14న సింగరేణి అధికారులు నిర్వహించే డోర్లి(1), డోర్లి(2)కు సంబంధించిన ప్రజాభిప్రాయ సేకరణను అడ్డుకుంటామని సింగరేణి నిర్వాసిత ఆర్‌అండ్‌ఆర్ కాలనీవాసులు పేర్కొన్నారు. బుధవారం తిర్యాణి మండలంలో విలేకరులతో మాట్లాడారు. సింగరేణి నిర్వాసిత ప్రాంతాల్లో ఆర్‌అండ్‌ఆర్ కాలనీల సమస్యలు పరిష్కరించకుండానే సింగరేణి అధికారులు డోర్లి(1), డోర్లి(2) మోయడానికి ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించడాన్ని ఖండిస్తున్నామని తెలిపారు. సింగరేణి నిర్వాసిత ప్రాంతాల్లో అధిక సంఖ్యలో ఈటీజీ తెగకు సంబంధించిన కొలాం గిరిజనులు అధిక సంఖ్యలో ఉన్నారని, వారి సమస్యలను పరిష్కరించకుండానే అధికారులు ప్రజాభిప్రాయ సేకరణకు రావడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఓసీ ప్రారంభ దశలో సింగరేణి అధికారులు ప్రతిరోజు తమ గూడానికి వచ్చి తమ భూములను ఇవ్వాల్సిందిగా కోరారని, కానీ సింగరేణి నిర్వాసిత ప్రాంతాల్లో సింగరేణి ఇచ్చిన హామీలు ఏ మాత్రం అమలుకాలేదని పేర్కొన్నారు. సింగరేణి గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చిన తర్వాతనే ప్రజాభిప్రాయ సేకరణకు తాము సహకరిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో తిర్యాణి మాజీ ఎంపీపీ ఆత్రం లక్ష్మణ్, గంగారాం పాల్గొన్నారు.

కండ్లకు గంతలు కట్టుకొని

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల నిరసన

- జిల్లా వైద్యాధికారికి వినతి పత్రం అందజేత

నవతెలంగాణ-ఆసిఫాబాద్



తమ డిమాండ్లు పరిష్కరించి తమ సర్వీస్‌ను రెగ్యులర్ చేయాలని ఎన్ఎహెచ్ఎం ఉద్యోగులు డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గత 7 రోజులుగా కలక్టరేట్ ఎదుట చేస్తున్న దీక్షలో భాగంగా కండ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. అనంతరం జిల్లా వైద్యాధికారి రామకృష్ణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ మాట్లాడుతూ ఎన్‌హెచ్‌ఎం స్కీం ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. ఎన్నికల సమయంలో కేసీఆర్ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులందరినీ రెగ్యులర్ చేస్తానని చెప్పి నేటికీ దశబ్ద కాలం పూర్తవుతున్న ఒక్క ఉద్యోగుని కూడా పెర్మనెంట్ చేయలేదని అన్నారు. రాష్ట్రంలో సుమారుగా 16,000 మంది ఉద్యోగులు గత 23 సంవత్సరాలు నుంచి పనిచేస్తూ చాలీచాలని వేతనాలు తీసుకుంటూ పేద బడుగు బలహీన వర్గాలకు వైద్యం అందించడంలో వారి ప్రాణాలను కాపాడడంలో అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో చెప్పినట్టు ఎన్‌హెచ్‌ఎంలో పనిచేస్తున్న ఉద్యోగులందరిని ఎలాంటి షరతులు లేకుండా రెగ్యులర్ చేయాలని, సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో ప్రగతిభవన్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి చిరంజీవి, ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బుడిపెల్లి మధుకర్, నాయకులు సధాలక్ష్మి, కౌన్సిలర్ సదానందం, సాయి, షకీల్, శ్రీదేవి, మమత, వెంకటేష్, కవిత, సంగీత, రజిని, అనూష, సౌందర్య, సంధ్య, సరిత, సులోచన, చామంతి, జ్ఞానేశ్వరి, ముస్తాక్, మాయ, లక్ష్మీ, చంద్రకళ పాల్గొన్నారు.



జిల్లా అభివృద్ధికి సీఎస్ఆర్ నిధుల వినియోగం

- ఆసిఫాబాద్ కలెక్టర్ బొర్కాడే హేమంత్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

సీఎస్ఆర్ నిధులతో జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ బొర్కడే హేమంత్ అన్నారు. బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఎలక్ట్రానిక్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఇసీఐఎస్) ఏజీఎంతో కలిసి జిల్లాలో ఈసీఐఎల్ ఆధ్వర్యంలో సీఎస్ఆర్ నిధులతో చేపట్టిన అభివృద్ధి కార్యాక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎస్ఆర్ నిధులతో జిల్లాలోని పీవీటీజీ పాఠశాలల అభివృద్ధి, జిల్లాలోని 15 కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో విద్యార్థినులకు శానిటరీ ప్యాడ్ల మిషన్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. తిర్యాణి మండలంలో పర్యాటక ప్రాంతం అయిన చింతరమాదర జలపాతం చూసేందుకు చాలా మంది పర్యాటకులు సందర్శనకు మూత్రశాలలు, మరుగుదొడ్లను ఈసీఐఎల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కస్తూర్బా గాంధీ విద్యాలయాలలో విద్యార్థినుల ఆరోగ్య భద్రత కొరకు శానిటరీ ప్యాడ్ల యంత్రాన్ని ఏర్పాటు చేసి సంవత్సరం వరకు యంత్రాల నిర్వహణ బాధ్యత ఈసీఐఎల్ ఇంజనీర్లు తీసుకోవడం సంతోషంగా ఉందని, కస్తూరిబా గాంధీ విద్యాలయాల ప్రత్యేక అధికారులు, ఉపాధ్యాయులు విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. యంత్రాల నిర్వహణపై ప్రత్యేక అధికారులు, ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి అశోక్, ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్, ఈసీఐఎల్ ఇంజనీర్లు, ప్రత్యేక అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఉపాధి పనుల అక్రమాలపై చర్యలేవీ..?

- సీఐటీయూ మండల కన్వీనర్ కూటికల ఆనంద్ రావు

నవతెలంగాణ-కెరమెరి



ఉపాధి హామీ పనుల్లో జరిగిన అక్రమాలపై చర్య లేవని సీఐటీయూ మండల కన్వీనర్ కూటికల ఆనందరావు ప్రశ్నించారు. బుధవారం ఆయన మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల జరిగిన సమాజిక తనిఖీ ప్రజా వేదికలో మండలంలోని అన్ని పంచాయతీలలో ఉపాధి హామీ పనుల్లో అక్రమాలు చోటుచేసుకున్నట్లు సామాజిక బృందం చేసిన తనిఖీల్లో తేల్చారని పేర్కొన్నారు. అక్రమాలు జరిగినట్టు ఆధారాలతో సహా ప్రజా వేదికలో బయట పెట్టినప్పటికి భాద్యులపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. సుమారు రూ.కోటి ప్రజాధనం దుర్వినియోగం అయినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఉపాధి పనుల్లో వెలుగు చూసిన అక్రమాలకు ఉపాధి హామీ సిబ్బంది కారకులు అయినప్పటికీ అధికారులు ఉదాసీనంగా వ్యవహరిం చడడం సరి కాదని అన్నారు. ఉపాధి పనుల్లో జరిగిన అక్రమాలకు భాద్యులైన, ఉపాధి హామీ సిబ్బంది, టెక్నీకల్ అసిస్టెంట్‌లను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

పెండింగ్ కేసులు లేకుండా చూడడమే లోక్ అదాలత్ లక్ష్యం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంవీ.రమేష్

నవతెలంగాణ-ఆసిఫాబాద్



జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పెండింగ్ కేసులు లేకుండా చూడడమే లోక్ అదాలత్ లక్ష్యమని జాతీయ లోక్ అదాలత్ ద్వారా కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంవీ.రమేష్ అన్నారు. బుధవారం జిల్లా కోర్టులో ఈ నెల 9న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌పై విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసులలో ఇరువర్గాల రాజీ మార్గంలో లోక్ అదాలత్ కేసుల పరిష్కారానికి వేదికగా నిలుస్తుందని, సివిల్, క్రిమినల్, కాంపౌండేబుల్, చెక్ బౌన్స్, పార్టిషన్, కుటుంబ సమస్యలు ఇతర అన్ని రకాల కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ నేపథ్యంలో కోర్టుల చుట్టూ తిరిగి సమయం వృధా కాకుండా, ఆర్థిక నష్టం లేకుండా సత్వర పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఆసిఫాబాద్ పరిధిలో ఉన్నవారు లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గత లోక్ అదాలత్‌లో 579 కేసులు పరిష్కారం అయ్యాయని ప్రస్తుతం ఈ నెల 9న నిర్వహించే లోక్ అదాలత్‌లో 1000 కేసులు పరిష్కారం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కోర్టు పరిధిలో గల వివిధ పోలీస్ స్టేషన్లలో అన్ని రకాల కేసులు 2000గా ఉన్నట్లు గుర్తించామన్నారు. కేసుల పరిష్కారం కోసం ఆసిఫాబాద్‌లో రెండు బెంచీలు, కాగజ్‌నగర్ ఒక బెంచ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. న్యాయవాదిని నియమించుకునే స్తోమత లేని వారికి న్యాయ సహాయం కోసం ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని, లోక్ అదాలత్ కార్యక్రమంలో సాధ్యమైన అన్ని కేసులు పరిష్కరించే దిశగా న్యాయవాదులు, పోలీసు అధికారులు సమన్వయంతో ప్రత్యేక చొరవ చూపాలని, ఇరువర్గాల పరస్పర అంగీకారంతో కేసులు పరిష్కరించే విధంగా చూడాలని తెలిపారు. కక్షిదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. లోక్ అదాలత్‌కు వచ్చే వారికి అవసరమైన భోజనాలు తాగునీటి సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు.

బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయం

- జడ్పీ చైర్ పర్సన్ కోవలక్ష్మీ

నవతెలంగాణ-ఆసిఫాబాద్



ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో గత తొమ్మిది సంవత్సరాల నుంచి చేస్తున్న అభివృద్ధి తమను తిరిగి అధికారంలోకి తీసుకువస్తుందని ఎన్నికల్లో తమ గెలుపు ఖాయమని జిల్లా పరిషత్ చైర్పర్సన్ కోవలక్ష్మి పునరుద్ఘాటించారు. జిల్లా కేంద్రాల్లోని ఆమె క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు 150 మందికిపైగా బీఆర్ఎస్‌లో ఆమె సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లోకి భారీ వలసలు పెరిగాయన్నారు. బీఆర్ఎస్ విజయం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ విధానం మూడు గంటల కరెంటు బీఆర్ఎస్ విధానం మూడు పంటలకు కరెంటు అని అన్నారు. అధికారంలోకి రాకముందే రైతు వ్యతిరేక విధానాలు ప్రవేశపెడతామంటున్న కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని, రైతు వ్యతిరేక పార్టీలు కాంగ్రెస్, బీజేపీకి బుద్ధి చెప్పాలని, రైతు బాంధవుడైన కేసీఆర్‌ను మూడోసారి ముఖ్య మంత్రిని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ అలీ బిన్ అహ్మద్, పార్టీ టౌన్ అధ్యక్షుడు అహమద్, మహమ్మద్, నిస్సార్, తాజ్, అహమద్, ఇమ్రాన్ పాల్గొన్నారు.

వసతిగృహాలకు సొంత భవనాలు నిర్మించాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో 20 పైగా గురుకులాలు ఉన్నప్పటికీ అవన్నీ అద్దె గదుల్లోనే కొనసాగుతున్నాయన్నారు. దీనితో అరకొర వసతుల్లో విద్యార్థులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి తలెత్తిందన్నారు. జిల్లా కేంద్రంలో ఇదే అదనగా ప్రయివేట్ భవనాల యజమానులు ఇష్టం వచ్చినట్లుగా అద్దె వసూలు చేస్తూ ప్రభుత్వ నిధులు వృధా అవుతున్నాయన్నారు. వెంటనే ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి శాశ్వత ప్రాతిపధికన భవన నిర్మాణాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి దుర్గం రాజ్ కుమార్, గెడం టీకానంద్, జిల్లా ఉపాధ్యక్షుడు పురుషోత్తం, పాల్గొన్నారు.

ఉన్నతమైన విద్యాబోధనకు 'ఉన్నతి' దోహదం



నవతెలంగాణ-కాగజ్‌నగర్

ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఉన్నతమైన విద్యాబోధనకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉన్నతి కార్యక్రమం ఎంతో దోహదం చేస్తుందని రాష్ట్ర విద్యా పరిశోధన సంస్థ ప్రొఫెసర్లు డాక్టర్ రవికాంత్‌రావు, డాక్టర్ అర్జున్‌లు అన్నారు. కాగజ్‌నగర్ డివిజన్‌లోని తెలుగు, హిందీ, ఇంగ్లీషు సబ్జెక్టులకు సంబంధించిన ఉన్నతి శిక్షణ కేంద్రాలైన జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల (సర్‌సిల్క్), ఓల్డ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను వారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులలో కనీస అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు, పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని అన్నారు. ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని తరగతి గదులలో గుణాత్మక విద్య అందించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ మానిటరింగ్ అధికారి ఉప్పులేటి శ్రీనివాస్, కోర్సు డైరెక్టర్లు దేవాజీ, శ్రీలత, రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

జోనల్‌స్థాయికి ఎంపికైన విద్యార్థులు

నవతెలంగాణ-కౌటాల

పాఠశాల స్పోర్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బుధవారం తిర్యాణి మండలకేంద్రంలోని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల్లో అండర్-14,17 విభాగంలో కౌటాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎస్ అంజన్న, బి శ్రీ చరణ్(యు-17 విభాగం), పి.గణేష్(యు-14 విభాగం)లో ఉత్తమ ప్రతిభ కనబరిచి త్వరలో జరిగే ఉమ్మడి ఆదిలాబాద్ జోనల్‌స్థాయికి ఎంపికయ్యారు. అనంతరం విద్యార్థులకు తగిన మెళుకువలు నేర్పి వారి ఎంపికకు కృషి చేసిన పాఠశాల పీఈటీ హరీష్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం శ్యామ్‌రావు, టీచర్లు ప్రత్యేకంగా అభినందించారు.

బెదిరింపులు మానుకొని సమస్యలు పరిష్కరించాలి

- కొనసాగుతున్న భగీరథ కార్మికుల సమ్మె

నవతెలంగాణ-ఆసిఫాబాద్

భగీరథ కాంట్రాక్ట్ కార్మికులను బెదిరించడం మానుకొని సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్ డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులు తమ యాజమాన్యాలు సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న సమ్మె ఐదో రోజు కొనసాగింది. అంతకుముందు ఎల్‌ఎన్టి ఓఎన్ఎమ్ మేనేజర్ సుకుమార్, ఐఆర్ అసిస్టెంట్ బాష, భగీరథ ఈఈ వెంకటపతితో పాటు ఇతర అధికారులతో చర్చలు జరుపగా అవి విఫలమయ్యాయి. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికులు సమ్మె చేస్తున్న నేపథ్యంలో యాజమాన్యాలు కార్మికులను భయపెట్టే ప్రయత్నాలు చేస్తున్నాయని అన్నారు. సమస్య పరిష్కారంపై దృష్టి సారించకుంటే భవిష్యత్తులో సమ్మె ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి దుర్గం లింగయ్య, నాయకులు సిహెచ్ బాల, జాదవ్ శ్రీకాంత్, మాచర్ల బుద్దయ్య, ఆల్తప్, ప్రేమ్ దాస్, రమేష్, చిరంజీవి, మిషన్ భగీరథ కాంట్రాక్ట్ కార్మికులు సెగ్మెంట్ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

అన్నదమ్ముల్లేని మహిళలకు కానుకలు

నవతెలంగాణ-కౌటాల

మండల కేంద్రంలో వికలాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కోసన్‌కార్ అనిల్ జన్మదినం సందర్భంగా బుధవారం అన్నదమ్ములు లేని పలువురు మహిళలకు రాఖీ పండుగను పురస్కరించుకొని చీరలను అందజేశారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్ మాట్లాడుతూ తన జన్మదినం సందర్భంగా అక్కాచెల్లెళ్లతో సమానులైన మహిళలకు చీరలను పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో భజన మండలి తాలుకా అధ్యక్షుడు చుదరి మణిరామ్, బొగ్గు కళాకారుల సంఘం జిల్లా కార్యదర్శి కొమ్ము పోశన్న, మాజీ సర్పంచ్ బురుషా నాగయ్య, మండలంలోని వికలాంగుల సంఘం నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

బెజ్జూర్‌లో కృష్ణాష్టమి వేడుకలు

నవతెలంగాణ-బెజ్జూర్

మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆశ్రమ పాఠశాలలో ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు మారుబాయి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మంచిర్యాల
గురువారం | సెప్టెంబర్ 07, 2023 | www.navatelangana.com

గుడిపేట్ హనుమాన్ గుడిలో చోరీ



ఖనవతెలంగాణ-హాజీపూర్

మండలంలోని గుడిపేట్ దుబ్బపల్లిలోని అభయాంజనేయ స్వామి గుడిలో మంగళవారం రాత్రి చోరీ జరిగింది. ఆలయ పూజారి తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం ఉదయం గుడికి వచ్చిన సమయంలో ఆలయ తలుపులు పగలగొట్టి వున్నాయని తెలిపారు. లోపలికి వెళ్ళి చూడగా హుండీ కనపడ లేదని తెలిపారు. గుడికి కొద్ది దూరంలో హుండీ తాళం పగలగొట్టి అందులోని సొమ్మును ఎత్తుకు పోయినట్టు గమనించారు. హుండీలో సుమారు రూ.20 వేల వరకు ఉండవచ్చని పేర్కొన్నారు. పోలీస్‌లకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

శిక్షణ పొందిన మహిళలకు రాత పరీక్షలు

నవతెలంగాణ-మందమర్రి

వృత్తి శిక్షణ కోర్సులలో శిక్షణ పొందిన మహిళలకు రాత పరీక్షలు నిర్వహించారు. సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో 2022-23 ఆర్థిక సంవత్సరంలో వృత్తి శిక్షణ కోర్సులలో శిక్షణ పొందిన మహిళలకు బుధవారం మందమర్రి సీఈఆర్ క్లబ్‌లో రాత పరీక్షలు నిర్వహించారు. దీనిలో టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్, మగ్గం వర్క్‌లో శిక్షణ పొందిన 261 మంది మహిళలు యువతులు పరీక్షలు రాశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏరియా పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్ మాట్లాడుతూ శిక్షణ తర్వాత స్వయం ఉపాధి మార్గాలను అన్వేషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ అధికారి శ్రీనివాసరావు, సింగరేణి సేవా సమితి కోఆర్డినేటర్ హైదరాబాద్ శివకుమార్, ఖాదీ గ్రామోద్యోగ్ మహా విద్యాలయ డీఓ నరేష్, సింగరేణి సేవా సమితి కోఆర్డినేటర్ మందమర్రి నెల్సన్, గ్రౌండ్ ఇన్‌ఛార్జి నస్పూరి తిరుపతి, కమ్యూనికేషన్ సెల్ కోఆర్డినేటర్ నరేష్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల కుటుంబాలకు ఆసరా.. 'కుటుంబ సంక్షేమ నిధి'

• టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కె.జంగయ్య



నవతెలంగాణ-హాజీపూర్

అకస్మాత్తుగా మరణించిన ఉపాధ్యాయుల కుటుంబాలను ఆదుకోవటానికి టీఎస్‌యూటీఎఫ్ ప్రారంభించిన కుటుంబ సంక్షేమ నిధిలో ఉపాధ్యాయులు అందరూ సభ్యులుగా చేరి సద్వినియోగం చేసుకోవాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె.జంగయ్య పిలుపునిచ్చారు. 'ఒక్కరి కోసం అందరు- అందరి కోసం ప్రతి ఒక్కరూ' అనే నినాదంతో పరస్పర సహకారం ప్రాతిపదికన తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న అద్భుతమైన పథకమని ప్రశంసించారు. జులై 1 నుంచి కుటుంబ సంక్షేమ నిధి ప్రారంభమైందని, ఇప్పటికే ఆరువేలమంది సభ్యులుగా చేరారని, ప్రతి సభ్యుడు రూ.100 చొప్పున లెక్కించి మరణించిన ఉపాధ్యాయుని కుటుంబానికి పదిహేను రోజులలోపే ఆర్థిక సహాయం అందజేస్తామన్నారు. ఆగస్ట్ 28న అనారోగ్యంతో మరణించిన లక్సెట్టిపేట మండల ఉపాధ్యాయుడు శనిగారపు రమేశ్ సంస్మరణ సభ బుధవారం మంచిర్యాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ కుమార్తె శ్రీజకు టీఎస్‌యూటీఎఫ్ కుటుంబ సంక్షేమ నిధి నుంచి రూ.ఆరు లక్షల చెక్కును సంక్షేమ నిధి చైర్మన్ చావ రవి, కార్యదర్శి ఎం రాజశేఖర్ రెడ్డి అందజేశారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గొల్ల రామన్న అధ్యక్షతన సంస్మరణ సభ నిర్వహించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి, సంక్షేమ నిధి కార్యదర్శి రాజశేఖరరెడ్డి, కోశాధికారి లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వి శాంతికుమారి, జిల్లా ప్రధాన కార్యదర్శి జి రాజవేణు, కుటుంబ సంక్షేమ నిధి జిల్లా కన్వీనర్ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నగదు రహిత వైద్యం పథకాన్ని అమలు చేయాలి

రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య కార్డులపై నగదు రహిత వైద్యం పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ చైర్మన్ చావ రవి డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో ఉపాధ్యాయుల మరణాలు అధికమయ్యాయని, మానసిక శ్రమ, పని వత్తిడి కారణం కావచ్చన్నారు. పాఠశాలల్లో ఉన్న అన్ని ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని, నియామకం ప్రక్రియ పూర్తయ్యేవరకు విద్యా వాలంటీర్లను నియమించాలని, పారిశుధ్య నిర్వహణ కోసం అన్ని పాఠశాలల్లో సర్వీసు పర్సన్స్‌ను నియమించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు కె జంగయ్య మాట్లాడుతూ ట్రెజరీల్లో ఆమోదంపొంది ఈ కుబేర్‌లో 12 నెలలుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులన్నీ తక్షణమే విడుదల చేయాలని, పీఆర్సీ కమిటీని నియమించి జులై 1 నుంచి మధ్యంతర భృతి ప్రకటించాలని డిమాండ్ చేశారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలి

కుటుంబ సంక్షేమ నిధి చైర్మన్, టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి టి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సీపీఎస్‌ను రద్దు చేయాలని, 2004 సెప్టెంబర్‌కు ముందే నోటిఫికేషన్ విడుదల చేసి 1.09.2004 తర్వాత నియామకమైన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని గురుకులాల్లో ఏకరూప పాలన అమలు చేయాలని, కేజీబీవీ, యుఆర్ఎస్, సమగ్ర శిక్ష, ఆశ్రమ పాఠశాలల కాంట్రాక్టు ఉద్యోగులకు బేసిక్ పే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చక్రపాణి, లావణ్య, జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్, జిల్లా కార్యదర్సులు చంద్రమౌళి, సంతోష్, దేవదాస్, నర్సయ్య పాల్గొన్నారు.

అభ్యాసకులు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

• మంచిర్యాల కలెక్టర్ బదావత్ సంతోష్



నవతెలంగాణ-నస్పూర్

వయోజన విద్యాశాఖ, లయన్సు క్లబ్ సఖి సంయుక్త ఆధ్వర్యంలో మహిళలకు అందించిన 100 రోజుల కుట్టుశిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న మెళకువలను అభ్యాసకులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్‌తో కలిసి కుట్టుశిక్షణ నేర్చుకొని స్వయం ఉపాధి పొందిన 37 మంది అభ్యాసకులకు ధృవపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మంచిర్యాల పట్టణంలోని ఆండాళమ్మ కాలనీలో వయోజన విద్యాశాఖ, లయన్స్ క్లబ్ సఖి ఆధ్వర్యంలో మహిళలకు అందించిన ఉచిత కుట్టుశిక్షణ పూర్తి చేసుకున్న అభ్యాసకులకు మూల్యాంకనము నిర్వహించి ఫలితాలు సాధించిన వారికి ధ్రువపత్రాలు అందించడం జరిగిందని, 37 అక్షర వాలంటీర్ల ద్వారా 185 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం జరిగిందని తెలిపారు. శిక్షణ ద్వారా స్వయం ఉపాధి కలుగుతుందని, కుటుంబ జీవనోపాధికి తోడ్పడుతుందని, మరింత నైపుణ్యాన్ని పెంపొందించుకొని నేటి ఆధునిక జీవన విధానానికి అనుగుణంగా కృషి చేయాలని, తీరిక వేళల్లో నిరక్షరాస్యులైన వయోజనులకు అక్షరాలు నేర్పించి సంపూర్ణ అక్షరాస్యతకు దోహదపడాలని తెలిపారు. చదువుకునే విద్యార్థులను కూడా బడికి పంపుటకు పరిసర ప్రాంతాలలో ప్రజలను చైతన్యపరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌పీలు పోకల వెంకటేశ్వర్లు, లయన్స్ క్లబ్ సఖి అధ్యక్షులు బండ శాంకరి, ఇన్స్‌పెక్టర్ జ్యోతి పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు రావాలి



నవతెలంగాణ-నస్పూర్

రక్తదానం పాముఖ్యతను వివరిస్తూ, ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు రావాలని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి.సంజీవరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ఆర్కే-8 డిస్పెన్సరిలో మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, రక్తదానం చేసిన 40 మంది ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ సామాజిక సేవలో భాగంగా రక్తదానం చేయడం చాలా సంతోషకరమైన విషయమని, డబ్బులతో కొనలేని వాటిలో రక్తం ఒకటని, మనం రక్తదానం చేయడం చాలా అవసరమని అన్నారు. అలాగే రక్తదానం చేస్తున్న ప్రతి ఒక్కరికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీ వారు ఆపదలో ఉన్న వారికి తలసేమియా, సికిల్ సేల్ వ్యాధిగ్రస్తులకు విరివిగా రక్తాన్ని అందించడం చాలా అభినందించదగిన విషయమని తెలియజేశారు. లైన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఫర్ బ్లడ్ డొనేషన్ క్యాంప్స్ లయన్ వి మధుసూదన్‌రెడ్డి స్వచ్చందంగా రక్తదానం చేసిన దాతలకు రెండు సంవత్సరాల వ్యవధి, రూ.లక్ష విలువ గల ప్రమాద బీమా పాలసీని ఉద్యోగులకు అందజేయడం చాల సంతోషకరమైన విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ పి.అరవిందరావు, డీవై సీఎంఓ డాక్టర్ రమేష్ బాబు, డాక్టర్ వేదవ్యాస్, డాక్టర్ లోకనాథ్‌రెడ్డి, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ కె భాస్కర్‌రెడ్డి, ఎంసీ మెంబర్ కాసర్ల శ్రీనివాస్, రక్త దాతలు పాల్గొన్నారు.

కేకే ఓసీపీలో నల్ల బ్యాడ్జీలతో నిరసన



నవతెలంగాణ-మందమర్రి

వీటీసీ కార్యాలయాల్లో రిటైర్డ్ ఉద్యోగులను తీసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో కెకె ఓసీపీలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. సింగరేణి వీటీసీ కార్యాలయాల్లో రిటైర్డ్ ఓవర్ మెన్, ఫోర్ మెన్‌లను తీసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మైనింగ్ అండ్ టెక్నికల్ సూపర్‌వైజర్లకు మద్దతుగా గురువారం కేకే ఓసీపీలో బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. అనంతరం ఓసి ప్రాజెక్ట్ మేనేజర్ వీరయ్యకి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ సింగరేణిలో అన్ని యూనియన్లు కలిసి లేబర్ కమిషనర్ వద్ద చేసుకున్న ఒప్పందాన్ని అమలు చేయకుండా ఫ్రంట్‌లైన్ సూపర్‌వైజర్‌లను మోసం చేస్తూ మెడికల్ అన్ ఫిట్ పేరిట జనరల్ మజ్దూర్ ఇస్తూ మానసిక వేదనకు గురి చేయడం సరికాదని, యూనియన్‌లతో చేసుకున్న ఒప్పందం ప్రకారం సర్ఫేస్‌లలో సూటబుల్ జాబ్ కల్పించి ఖాళీలలో మెడికల్ అన్‌ఫిట్ అయిన మైనింగ్ అండ్ టెక్నికల్ సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. సర్వీస్ అయిపోయిందని విధుల నుంచి తొలగించిన యాజమాన్యం వారిని మరలా తీసుకొని బోధన చేయించడం ఏ విధంగా సబబని ప్రశ్నించారు. ఇలాంటి విధానాలు మానుకొని ఇచ్చిన సర్క్యులర్‌ను ఉపసంహరించుకొని కార్మిక సంఘాల ఒప్పందం మేరకు సూటబుల్ జాబ్ సర్క్యులర్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిట్ సెక్రటరీ మేడిరాజమల్లు, బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్.వెంకట స్వామి, కార్యదర్శి అల్లి రాజేందర్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ మహమ్మద్ ఆరిఫ్, మైనింగ్ ఓవర్ మెన్లు ఫోర్ మెన్లు, కార్మికులు పాల్గొన్నారు.

భారీ వర్షానికి కూలిన ఇల్లు



నవతెలంగాణ-భీమారం

గత నాలుగు రోజులుగా మండలంలో భారీగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో మండలంలోని ఆరెపల్లి గ్రామానికి చెందిన దుర్గం వెంకటయ్య నివాస గృహం మంగళవారం రాత్రి భారీ వర్షాల తాకిడికి కూలిపోయింది. ఈ ప్రమాద ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరుగక పోవడంతో ఆ కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. మంగళవారం రాత్రి వెంకటయ్య కుటుంబ సభ్యులతో కలిసి ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో ఈ ఘటన జరిగిందని బాధితుడు పేర్కొన్నారు. ఇంట్లో తమ భార్య తార, కూతురు, కొడుకు ఉన్నామని, ఇంటి నలు గోడల్లో ఒక ప్రక్క గోడ ఒక్క సారిగా కూలి పడటంతో తేరుకున్నామని బాధితుడు తెలిపాడు. దీంతో పైన ఉన్న పెంకులు పడుతుండటంతో మెలుకువ వచ్చి ఇంట్లో నుంచి అందరం బయటకు పరుగులు తీశామన్నారు. ఈ ఘటనలో గోడ ఇంటి బయటివైపు పడటంతో ఎలాంటి ప్రమాదం జరుగలేదని, ఇంటి సామాగ్రి మాత్రం ధ్వసం అయ్యి ఆస్తి నష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయాడు.

ఏడాదిలోగా 232 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంటు

• మొదటి దశ 224 మెగావాట్లతో రూ.500 కోట్లు ఆదా
• 2024 నాటికి 532 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్లు



నవతెలంగాణ-జైపూర్

సోలార్ విద్యుత్ ప్లాంట్లతో లాభాలు అర్జిస్తున్న సింగరేణి సంవత్సరంలోగా 2వ దశ చేపట్టనున్న 232 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు సిద్ధమైంది. సింగరేణి వ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో చోట్ల నిర్మించనున్న 8 ప్లాంట్లు రూ. 1,348 కోట్ల అంచనా వ్యయంతో పూర్తి చేయాలని భావిస్తోంది. ఈ మేరకు సింగరేణి విద్యుత్ విభాగం ఉన్నతాధికారులతో సింగరేణి సీఎండీ ఎన్ శ్రీధర్ బుధవారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో సమావేశమయ్యారు. నూతనంగా నిర్మించ తలపెట్టిన సోలార్ విద్యుత్ ప్లాంట్ల పనుల నిర్వాహణ నిమిత్తం దేశవ్యాప్తంగా టెండర్లు ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ మేరకు ఈ నెల 11న ప్రీ బిడ్ సమావేశం నిర్వహించాలని ఏజెన్సీల సందేహాలు నివృత్తి చేయాలని సూచించారు. సమర్థులైన ఏజెన్సీలకు పనులు అప్పగించాలని, ఎట్టి పరిస్థితుల్లో వచ్చే ఏడాది సెప్టెంబర్ నాటికి 232 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ల నిర్మాణం పూర్తి చేసి ఉత్పత్తిని ప్రారంబించాలని సూచించారు. 2వ దశలో నిర్మించ తలపెట్టిన సోలార్ ప్లాంట్ కోసం సింగరేణి వ్యాప్తంగా ఉన్నటువంటి సింగరేణి ఖాళీ భూముల వివరాలను డైరెక్టర్ సత్యనారాయణ రావు వివరించారు. మందమర్రిలో 240 ఎకరాల్లో 76.5 మెగావాట్లు, రామగుండం ఏరియా ఓవర్ బర్డెన్ డంపు, సమీపంలో గల 166 ఎకరాల్లో 37 మెగావాట్లు, శ్రీరాంపూర్ ఏరియాలో గల 96 ఎకరాల్లో 27.5 మెగావాట్లు, కొత్తగూడెంలో 130 ఎకరాల్లో 32.5 మెగావాట్లు, సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం ప్రాంగణంలో గల 130 ఎకరాల్లో 37.5 మెగావాట్లు, ఇల్లందు ఏరియాలో గల 55 ఎకరాల్లో 15 మెగావాట్లు, భూపాల్‌పల్లిలో గల 45 ఎకరాల్లో 10 మెగావాట్లు, రామగుండం -1 ఏరియాలో గల 13 ఎకరాల్లో 5 మెగావాట్ల సోలార్ ప్లాంట్ల ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. సింగరేణి చరిత్రలో తొలిసారిగా 300 మెగావాట్ల సామర్థ్యం గల సోలార్ ప్లాంట్ల నిర్మాణానికి 2020 సంవత్సరంలో సింగరేణి యాజమాన్యం శ్రీకారం చుట్టింది. సీఎండీ శ్రీధర్ ప్రత్యేక చొరవతో వీటిలో పూర్తి చేసిన 224 మెగావాట్ల ప్లాంట్ల నుండి ఇప్పటి వరకు 731 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి సాధించడం ద్వార రూ. కంపెనీ విద్యుత్ బిల్లులో రూ. 515 కోట్లు ఆదా చేసుకున్నట్లు సంస్థ వెల్లడించింది. ప్రతి సంవత్సరం గనులు, కాలనీల అవసరాలకు వినియోగిస్తున్న మొత్తం విద్యుత్ సుమారు 700 మిలియన్ యూనిట్లు కాగా దీనికోసం కంపెనీ సుమారు రూ. 490 కోట్లు తెలంగాణ డిస్కంలకు చెల్లిస్తోంది. అయితే సోలార్ ప్లాంట్లు స్థాపించి 224 మెగావాట్ల ప్లాంట్ల నుంచి గత సెప్టెంబర్ నుండి ఆగస్టు వరకు ఏడాది కాలంలో 342 మిలియన్ యూనిట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి సాధించినట్లు పేర్కొంది. దీనిని రాష్ట్ర విద్యుత్ గ్రిడ్‌కు అనుసంధానం చేయడం ద్వార సంస్థకు ఏడాదిలో రూ. 240 కోట్లు ఆదా అయినట్లు పేర్కొంది. ఈ క్రమంలో జూలై 14న ఏర్పాటు చేసిన బోర్డు సమావేశంలో 232 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ల నిర్మాణం కోసం రూ.1348 కోట్లతో సమర్పించిన డీపీఆర్‌కు సింగరేణి బోర్డు ఆఫ్ డైరెక్టర్లు ఆమోదం తెలిపినట్లు వెల్లడించింది. మరో ఏడాదిలో సింగరేని సంస్థ తన 530 మెగావాట్ల సోలార్ ప్లాంట్ల ద్వార 700 మిలియన్ యూనిట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

ప్రజలను మోసం చేసి చీరలు పంచుతున్నారు

• ఎమ్మెల్యే దివాకర్ రావు

నవతెలంగాణ-హాజీపూర్



మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్ సాగర్‌రావు ప్రజలను మోసం చేసిన డబ్బులతోనే చీరలు పంపిణీ చేస్తున్నాడని మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు విమర్శించారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకుల వైఖరిపై ఘాటు గా స్పందించారు. మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్ సాగర్‌రావు అవినీతి బాగోతాలు నియోజకవర్గ ప్రజలకు తెలుసునని అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నేతల వద్ద రూ.కోట్లు వసూలు చేసి మోసం చేసిన ఘనత ప్రేమ్ సాగర్ రావు కే దక్కిందన్నారు. సుమారు రూ.6 కోట్లు వసూలు చేయడంతో సొంత పార్టీ నేతలే గాంధీభవన్‌లో ఫిర్యాదు చేశారని ఆరోపించారు. ప్రేమ్‌సాగర్ జీవితమే అవినీతి బాగోతం అని అన్నారు. నమ్మిన నాయకులు కార్యకర్తలను మోసం చేయడంలో ప్రేమ్ సాగర్‌రావు ను మించిన వ్యక్తి లేరని విమర్శించారు. ప్రేమ్ సాగర్ రావు తన సొంత ఇంటి నిర్మాణం కోసమే వ్యాపారులను బెదిరించి నేటికీ డబ్బులు ఇవ్వని చరిత్ర ఉందని ఇప్పటికి కూడా వ్యాపారులు ఆ డబ్బుల కోసం ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, నస్పూర్ చైర్మన్ ఈ సంపల్లి ప్రభాకర్, లక్షెట్టిపేట మున్సిపల్ చైర్మన్ నల్మాస్ కాంతయ్య పాల్గొన్నారు.

11వ వేజ్ బోర్డు ఏరియర్స్ మొత్తం చెల్లించాలి



నవతెలంగాణ-మందమర్రి

11వ వేజ్ బోర్డు ఏరియర్స్ మొత్తాన్ని కార్మికులకు ఒకేసారి చెల్లించాలని ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ డిమాండ్ చేశారు. బుధవారం మందమర్రి కేకే-5 గని ఎదుట ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ 11వ వేజ్ బోర్డు ఏరియర్స్‌ని కార్మికులకు ఒకేసారి చెల్లించాలని, 2022-2023 ఆర్థిక సంవత్సరానికి వచ్చిన లాభాలలో 35శాతం వాటాను కార్మికులకు వెంటనే చెల్లించాలని అన్నారు. ఇన్‌కమ్ టాక్స్ యాజమాన్యం చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇతర సంస్థల నుంచి రావలసిన రూ.29000 కోట్ల బకాయిల నుండి రూ.3వేల కోట్లు కార్మికులకు ఇవ్వలేరా అని ప్రశ్నించారు. బొగ్గు బండల కింద ప్రాణాలు పణంగా పెట్టి లాభాలు తెచ్చిన ఉద్యోగులను ఇబ్బందికి గురి చేస్తున్నారని, సీఎం కేసీఆర్ ఎందుకు మౌనంగా ఉంటున్నారని కార్మికులపై ప్రేమ ఉంటే ఒకేసారి ఏరియర్స్ చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ జాయింట్ సెక్రటరీ కంది శ్రీనివాస్, ఫిట్ సెక్రటరీ, దేవాసాని సాంబయ్య, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు సంపత్, తిరుపతి, చంద్రశేఖర్, సంతు, అలి, చందు, కొండయ్యలు పాల్గొన్నారు.

కవ్వాల్ జింకల పునరుత్పత్తికి అనువైన ప్రదేశం



నవతెలంగాణ-జన్నారం

గడ్డి మైదానాలు, నీటి వనరులు గల కవ్వాల్ ప్రాంతం జింకల పునరుత్పత్తికి అనువైన ప్రదేశమని రాష్ట్ర అటవి ముఖ్య సంరక్షణ అధికారి (పీసీసీఎఫ్) లోకేశ్ జైశ్వాల్ అన్నారు. బుధవారం కవ్వాల్ టైగర్ జోన్ పరిధిలోని జన్నారం అటవీ డివిజన్ తాళ్లపేట్ రేంజ్ పరిధిలో ఏర్పాటు చేసిన జింకల పునరుత్పత్తి. మూషిక జింకల పునరుత్పత్తి కేంద్రాలలో జింకలను, మూషిక జింకలను గడ్డి క్షేత్రాల నిపుణుడు జీడీ మురత్కర్, సీసీఎఫ్ వినోద్ కుమార్‌లతో కలిసి ఆయన విడుదల చేశారు. అనంతరం గడ్డి క్షేత్రాలను పరిశీలించారు. నీటి వసతులపై ఆరా తీశారు. జింకల, మూషిక జింకల పునరుత్పత్తి కేంద్రాలని పరిశీలించారు. వీటిని పెంచే విధానం తిరిగి ఇతర ప్రాంతాలకు పంపే విధానాన్ని తెలుసుకున్నారు. హైదరాబాద్ జూ నుంచి తీసుకువచ్చిన ఈ జింకలను పునరుత్పత్తి కేంద్రంలో ఉంచి వాటి సంతతిని పెంచుతున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలోనే జన్నారం అటవి డివిజన్‌లోనే పునరుత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేసి జింకల సంతతిని పెంచుతున్నట్లు తెలిపారు. మూడు దశలలో ఉత్పత్తి అయిన జింకలను ఇతర ప్రాంతాలకు తరలిస్తామన్నారు. పులుల అభయారణ్యంలో జింకల ఉత్పత్తి తక్కువగా ఉన్న ప్రాంతంలో ఈ జింకలను వదిలేయడం జరుగుతుందని పీసీసీఎఫ్ తెలిపారు. ఆయన వెంట డీఎఫ్ఓ శివ్ ఆశిష్ సింగ్, ఎఫ్‌డీఓ మాధవరావు పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వండి

నవతెలంగాణ-దండేపల్లి

2024లో జరగబోయే ఎన్నికల్లో మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ అభ్యర్థిగా తనకు అవకాశం ఇవ్వాలని కోరుతూ మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన గాదె శ్రీనివాస్ బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుధవారం రాష్ట్ర రాజధానిలోని పార్టీ కార్యాలయంలో స్థానిక నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గాదె శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీ కోసం ఊహ తెలిసినప్పటి నుంచి పనిచేస్తున్నామని ఎవరో మధ్యలో వచ్చి డబ్బు బలం చూపించి తమకు సీటు కావాలని తమను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆయన అన్నారు. పార్టీ నాయకత్వానికి అన్ని తెలుసు అని వారు అన్ని గమనిస్తున్నారు అని అర్హులైన వారికే ఎన్నికల్లో సీటు కేటాయిస్తారని 2024లో జరగబోయే స్థానిక ఎన్నికల్లో తనకే సీటు తగ్గుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఆయన వెంట మంచిర్యాల అసెంబ్లీ కోఆర్డినేటర్ బీజేపీ రాష్ట్ర నాయకులు మేరీ మాటి మెరదేశ్ ఆయనను బలపరిచారు. తనకు సీటు కేటాయిస్తే ప్రజా సేవ చేసి పార్టీ రుణం తీర్చుకుంటానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. అధిష్టానం సరైన నిర్ణయం తీసుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ఎన్నికలు జరిగే వరకు అడహక్ కమిటీ

నవతెలంగాణ-జైపూర్

సింగరేణి ఎస్టీపీపీ కాంట్రాక్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ యూనియన్ ఎన్నికలు నిర్వహించే వరకు అడహక్ కమిటి ఎన్నుకోవడం జరిగిందని అనుబంధ సంఘం బీఎంఎస్ నాయకులు పేరం రమేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్టీపీపీ కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసుకున్న యూనియన్ కాల పరిమితి 6 సంవత్సరాలు పూర్తి అవుతున్నందున తిరిగి ఎన్నికలు నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. కాగా ఎస్టీపీపీ కాంట్రాక్టు కార్మికుల హక్కుల సాధనకు 2022 జూలై నెలలో 25 డిమాండ్లతో కూడిన సమ్మె నోటీస్ యాజమాన్యానికి పంపించగా యాజమాన్యం కార్మిక చట్టం ప్రకారం చెల్లించాల్సిన అలవెన్సులు, కనీస వేతనాలు చెల్లించకుండా కార్మికులకు అన్యాయం చేస్తుందని ఈ సంధర్బంగా పేర్కొన్నారు.

విద్యుత్ షాక్‌తో ఒకరు మృతి

కాసిపేట : మండలంలోని వెంకటపూర్ పంచాయితిలోని కొలంగూడెంకు చెందిన టెకం మారు (22) తన ఇంట్లో విద్యుత్ షాక్‌తో మృతి చెందినట్లు దేవాపూర్ ఎస్సై ఆంజనేయులు పేర్కొన్నారు. మంగళవారం రాత్రి నామకరణం కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా బంధువులకు భోజనం వడ్డించేందుకు కూర పాత్రను తీసుకొస్తుండగా విద్యుత్ షాక్ తగిలినట్లు వెంటనే అక్కడ వున్న వారు కరెంటు మెయిన్ అఫ్ చేసినప్పటికి అతను మృతి చెందినట్లు పేర్కొన్నారు. ఆ కూర పాత్రకు సీలింగ్ ఫ్యాన్‌కు వున్నా కరెంట్ వైరు తెగి రేకుల షెడ్ ఇనుప రాడుకు తగిలి ఉండటం వల్ల విద్యుత్ షాక్‌కు గురైనట్లు పేర్కొన్నారు. మృతు డి తండ్రి గంగు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలకు సమయాత్తం

నవతెలంగాణ-నస్పూర్

సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలకు కేంద్ర లేబర్ కమిషనర్ సమయాత్తం అవుతున్నట్టు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షుడు, వేజ్ బోర్డ్ సభ్యుడు వాసిరెడ్డి సీతారామయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం అక్టోబర్‌లో ఎన్నికలు జరపడానికి కేంద్ర లేబర్ కమిషనర్ సెప్టెంబర్ 11వ తేదీన డిప్యూటీ సీఎల్సీ కార్యాలయం హైదరాబాదులో యూనియన్లు, యాజమాన్యంతో సమావేశం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో కార్మిక సంఘాలతో మాట్లాడి గుర్తింపు సంఘం ఎన్నికల తేదీని ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టును ఆశ్రయించడంతోనే డిప్యూటీ సీఎల్సీ ఎన్నికలకు సమయాత్తం అవుతుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించి, కార్మికుల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు.

కల్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-వేమనపల్లి

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 10 మంది లబ్ధిదారులకు రూ.10,01,160 విలువ చేసే కల్యాణలక్ష్మి చెక్కులను సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తహసీల్దార్ సదానందం, ఎంపీడీఓ లక్ష్మయ్య, ఎంపీపీ కొలి స్వర్ణలతతో కలిసి పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్యాణలక్ష్మి పథకం పేదింటి ఆడపడుచులకు వరం లాంటిదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మేనమామ స్థానంలో ఉండి ప్రతి ఇంటి ఆడపడుచుకు రూ.1,00,116 అందించి ఆదుకుంటున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలో కూడా అమలు కావడం లేదని వివరించారు. ఈ కార్యక్రమంలో నీల్వాయి ఎంపీటీసి రుద్రభట్ల సంతోష్ కుమార్, సహకార సంఘం చైర్మన్ కుబిడే వెంకటేష్, సర్పంచులు కుబిడే మధూకర్, కొండగొర్ల బాపు, బెద్దల రాజలింగు, కంప్యూటర్ ఆపరేటర్ ప్రేమ్‌రాజ్ పాల్గొన్నారు.

బీఎస్ఎఫ్ బార్డర్‌లో జిల్లా విద్యార్థి

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్(బీఎస్ఎఫ్)లో ఉద్యోగాన్ని ఆదిలాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్, కామర్స్ డిగ్రీ కళాశాల విద్యార్థి ఉల్లాస్ సాధించారు. బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ జలగం అనిత సిబ్బంది ఉల్లాస్‌ను పుష్పగుచ్ఛాలు, శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ దేశ సరిహద్దులో పనిచేయడానికి తమ కళాశాల విద్యార్థి వెళ్లడం గర్వంగా ఉందని పేర్కొన్నారు.

చిన్నారులకు టీకా తప్పకుండా వేయించాలి

నవతెలంగాణ-నార్నూర్

చిన్నారులకు తప్పకుండా టీకాలు వేయించాలని పీహెచ్ఎన్ సుశీల, సూపర్వైజర్ చరణ్ దాస్ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ఆరోగ్యకేంద్రం సబ్‌సెంటర్‌లో చిన్నారులకు టీకాలు వేశారు. టీకా వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. వారి వెంట హెల్త్ సూపర్వైజర్ శతవ్వ, వైద్య సిబ్బంది జంగుబాయి, ఈశ్వర్, అంగన్వాడిలు సంగీత, స్వప్న, ఆశాలు జ్యోతి, లక్ష్మీ ఉన్నారు.

అత్యవసర పరిస్థితుల్లో యువకుడి రక్తదానం

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

అత్యవసర సమయంలో రక్తదానం చేసి ఉదారతను చాటుకున్నాడు పట్టణానికి చెందిన యువకుడు ఫయిమ్. రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై ప్రాణాపాయ స్థితిలో ఉన్న బేల మండలంలోని మశాల(కె) గ్రామ పంచాయతీలో గల దుబ్బగూడ గ్రామానికి చెందిన మెస్రం భీంరావుకు రక్తం అవసరమని రిమ్స్ వైద్యులు తెలిపారు. కుటుంబ సభ్యులు యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రూపేష్ రెడ్డిని సంప్రదించారు. వెంటనే ఫయిమ్ అనే యువకుడు రక్తదానం చేసాడు. దీంతో కుటుంబ సభ్యులు వీరికి కతజ్ఞతలు తెలిపారు.

రైల్వేలైన్‌కు వంద శాతం నిధులపై హర్షం

నవ తెలంగాణ-సారంగాపూర్

నిర్మల్ ప్రజల చిరకాల వంచఅయిన రైల్వేలైన్ పనులకు కేంద్రం వంద శాతం నిధులు విడుదల చేయడాన్ని మండల బీజేపీ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రంలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. రైల్వేలైన్ కోసం కేంద్రం నిధులు విడుదల చేయడాన్ని స్వాగతిస్తు ప్రధానికి కృతజ్ఞాతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కరిపే విలాస్, సీనియర్ నాయకులు చంద్రప్రకాష్ గౌడ్, బడి పోతన్న, చెన్న రాజేశ్వర్, సామల వీరయ్య, సాహెబ్‌రావ్, కె మహేష్ రెడ్డి, నరేష్, మహేందర్ పాల్గొన్నారు.

11న జాతీయ అప్రెంటిష్‌షిప్ మేళా

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఈనెల 11న జాతీయ అప్రెంటిష్ షిప్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ సుజాత ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో ఐటీఐ పూర్తి చేసిన విద్యార్థులు ఆన్లైన్ వెబ్‌సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ కాపీ, ఆధార్ కార్డు, ఎస్ఎస్‌సీ మెమో, కులధృవీకరణ, ఐటిఐ పాస్ సర్టిఫికెట్ రెండు పాస్ ఫోటోలతో మేళాలో పాల్గొనాలని సూచించారు. సెలెక్ట్ అయిన అభ్యర్థులకు అప్రెంటిష్ షిప్ యాక్ట్ ప్రకారం ఫండ్‌ని శిక్షణ కాలంలో నేరుగా అభ్యర్థులకు అకౌంట్లో జమ చేయడం జరుగుతుంది తెలిపారు. కావున ఐటీఐ విద్యార్థులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

నవ తెలంగాణ-ఇంద్రవెల్లి

మండల కేంద్రంలోని సమీప వాగులో గుర్తు తెలియని వ్యక్తి శవం లభ్యమైంది ఎస్సై డి సునీల్ తెలిపారు. పసుపు రంగు చొక్క వేసుకున్న వ్యక్తి వయస్సు సుమారు 40 నుంచి 45 వరకు ఉంటుందని పేర్కొన్నారు. ఈ వ్యక్తి ఆ చూకి తెలిసిన వారు స్థానిక పోలీసు స్టేషన్‌లో సమాచారం అందించాలన్నారు.

పీజీ కోర్సులలో ప్రవేశాలకు దరఖాస్తులు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

సీపీజీఈటీ-2023 సంవత్సరంలో నిర్వహించిన అర్హత పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు పీజీలో అడ్మిషన్లు పొందేందుకు ప్రవేశాలు జరుగుతున్నాయని ఆదిలాబాద్ ప్రభుత్వ ఆర్ట్స్, కామర్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జలగం అనిత ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కళాశాలలో ఎం.కామ్, ఎంఏ(ఎకనామిక్స్), ఎంఏ(తెలుగు), ఎంఏ(ఇంగ్లీష్) కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. వివరాల కోసం కళాశాల పీజీ కోఆర్డినేటర్ చంద్రకాంత్ సెల్‌నెం. 9949685090ను సంప్రదించాలని సూచించారు.

కేంద్రం నిధులతోనే ఆదిలాబాద్ టూ ఆర్మూర్ రైల్వేలైన్

నవతెలంగాణ-బోథ్

కేంద్ర ప్రభుత్వ నిధులతోనే ఆదిలాబాద్ టూ ఆర్మూర్ రైల్వేలైన్ ఏర్పాటు చేస్తున్నట్లు ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షుడు జి గొర్ల రాజు యాదవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అదిలాబాద్ నుండి నిర్మల్ మీదుగా ఆర్మూర్, హైదరాబాద్ పఠాన్ చెరువు వరకు రైల్వేలైన్ ఎంపీ సోయం బాపురావ్ కృషితోనే మంజూరు అయిందన్నారు. మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ప్రచారం చేసుకోవడం తప్ప చేసిందేమీ లేదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం వారి కోటాను ఇవ్వని కారణంగా తెలంగాణలో 700 కిలోమీటర్ల మేర రైల్వేలైన్ ఆగిపోయాని తెలిపారు. రైల్వేలైన్ మంజూరు చేసినందుకు ప్రధాని నరేంద్ర మోదీ, రైల్వేశాఖ మంత్రి, ఎంపీ సోయం బాపురావులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పిడుగు అశోక్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చాబంతుల కష్ణ, నాయకులు రమేష్, వెండి సోమేశ్వర్ ఉన్నారు.

జాబ్‌మేళాకు స్పందన

నవతెలంగాణ - రెబ్బెన

మండల కేంద్రంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాలలో బుధవారం ఉపాధి, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో మినీ జాబ్‌మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ మాట్లాడుతూ నిరంతరం అభివృద్ధి చెందుతూ దేశంలోనే ముఖ్య కేంద్రం(ఫార్మాహబ్)గా ఎదుగుతున్న హైదరాబాద్‌లోని ఫార్మా రంగంలో అవకాశాలను అందిపుచ్చుకొని జీవితాలను తీర్చిదిద్దుకోవాలన్నారు. రెబ్బెన ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జాకీర్ మాట్లాడుతూ ప్రయివేటు రంగంలోనైనా ఎప్పటికీ అభివృద్ధి ఉండే ఎవర్‌గ్రీన్ రంగాలైన ఫార్మా, ఈకామన్స్ రంగాల్లో మంచి భవిష్యత్తు ఉందని, వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని నిరుద్యోగులకు పిలుపునిచ్చారు. ఈ జాబ్‌మేళాలో వంద ఉద్యోగాల కోసం పరీక్షలు నిర్వహించగా దాదాపు 49 మంది ఉద్యోగార్థులుగా నిరుద్యోగులు పాల్గొనగా 14 మందిని ప్రాథమికంగా ఎంపిక కాగా అందులో నుండి ఏడుగురు ఎంపికయ్యారని జిల్లా ఉపాధి కల్పన అధికారి తెలిపారు. కార్యక్రమంలో ఉపాధి కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ వెంకటరమణ, ఎంజీఎస్ సెల్లో రాహుల్, బైజూస్ సెల్లో అభిలాష్, ప్రయివేటు కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

తెలంగాణ వచ్చిన తర్వాతే అభివృద్ధి

- రాష్ట్ర మంత్రి అల్లోల్ల ఇంద్రకరణ్‌రెడ్డి



నవతెలంగాణ-దిలావర్‌పూర్

సమాఖ్య రాష్ట్రంలో జరగని అభివృద్ధి తెలంగాణ వచ్చిన తరువాత జరిగిందని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా సిర్గాపూర్, ఒడ్డెపల్లి గ్రామాల అభివద్ధి కార్యక్రమాల్లో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించారు. గ్రామపంచాయతీ భవనాన్ని, గురిడిరెడ్డి సంఘ భవనం, మున్నూరు కాపు సంఘ భవనం, వడ్డెర కాలనీలోని కమ్యూనిటీ భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణలోని అన్ని గ్రామాల్లో దేవాలయాలు నిర్మాణాలు, గ్రామాల అభివద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. సిర్గాపూర్ గ్రామ పంచాయతీ భవనానికి రూ.25 లక్షలు, మున్నూరు కాపు సంఘం భవనానికి రూ. 10లక్షలు, గురిడిరెడ్డి సంఘ భవనానికి రు.10లక్షలు, వడ్డెర కాలనీ కమ్యూనిటీ భవనానికి రూ. 7లక్షల మంజూరు చేసి భవన నిర్మాణాలకు తోడ్పాటును అందించామన్నారు. రైతు రుణమాఫీ, రైతుభీమా, దళిత బందు లాంటి పథకాలు చేపట్టిందని గుర్తు చేశారు. ప్రతి గ్రామం, వాడకు సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇట్టడి గంగారెడ్డి, ఎంపీపీ పాల్దె అక్షర అనిల్, అడిషనల్ కలెక్టర్ కిషోర్ కుమార్, ఎఫ్ఏసీఎస్ చైర్మెన్ ధర్మజి రాజేంధర్, పారిశ్రామికవేత్త మురళీధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు చిలుక రమణ, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి, జడ్పీ కోఆప్షన్ సభ్యులు యు.సుభాష్ రావు, మండల పీఏసీఎస్ చైర్మెన్ రమణ, సీఓ సుధీర్ బాబు, శంకరయ్య వైస్ ఎంపీపీ బాబురావు, తహసీల్దార్ సరిత, కాల్వ లక్ష్మీనరసింహ ఆలయ చైర్మెన్ మహేష్, ఎంపీఓ అజీజ్ ఖాన్, రజక సంఘం అధ్యక్షుడు పోశెట్టి, గురిడిరెడ్డి సంఘం అధ్యక్షుడు నరసింహారెడ్డి, కాల్వ, న్యూలోలం, మాడేగాం సర్పంచులు తిరుమల శ్రీనివాస్, ఒడ్నం సవిత కష్ణ, సుంకరి సరిత రాజు, మండల ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

నర్సాపూర్(జి)లో..

అన్ని వర్గాల అభివృద్ధి ప్రధాన ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. బుధవారం నర్సాపూర్(జి) మండలం రాంపూర్‌లో వివిధ కుల సంఘాల కమ్యూనిటీ భవనాలతో పాటు తెలంగాణ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. అంతకుముందు మంత్రి ఘన స్వాగతం పలికి పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. గ్రామాలలో మౌలిక సౌకర్యాలతో పాటు అన్ని వర్గాలకు అండగా వివిధ పథకాలను అమలు చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో నిర్మల్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపిస్తున్నట్లు తెలిపారు చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోవింద్‌రెడ్డి, జడ్పిటిసి రామయ్య, ఎంపీపీ రేఖ రమేష్, జిల్లా కో ఆప్షన్ మెంబర్ యు.సుభాష్‌రావు, పిఎసిఎస్ చైర్మన్ రమణరెడ్డి, రైతు బంధు సమితి అధ్యక్షుడు గంగారెడ్డి, ఎంపీటీసీ మల్లేష్, రవి, గంగారం, జీవన్‌రావ్, ఇర్ఫాన్, ప్రవీణ్, బిఆర్ ఎస్ అధ్యక్షుడు నవీన్, సక్కరి ముత్యం, నారాయణ, పిప్పెర రాజు, విడిసి సభ్యులు లస్మయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

దివ్యాంగులు ఓటు హక్కును వినియోగించుకోవాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రానున్న ఎన్నికల్లో దివ్యాంగులు వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సీనియర్ సిటిజన్లు, దివ్యాంగులకు ఓటరు నమోదు, ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితాలో పేరు ఉన్నవారు మాత్రమే ఓటు వేయడానికి అర్హులని తెలిపారు. వోటర్స్.ఈసీఐ.జీఓవీ.ఇన్ వెబ్‌సైట్ ద్వారా ఓటర్ జాబితాలో వివరాలను చూసుకునే అవకాశం ఉందని తెలిపారు. జిల్లాలోని బోథ్ నియోజకవర్గంలో 2470, ఆదిలాబాదు నియోజకవర్గంలో 2195 మంది దివ్యాంగులు ఉన్నారని తెలిపారు. అర్హులైన దివ్యాంగులు, అక్టోబర్ 1, 2023 వరకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఈ నెల 19లోగా ఓటరుగా నమోదుకు చేసుకోవాలని సూచించారు. అక్టోబర్ 4న తుది ఓటరు జాబితాను విడుదల చేస్తామన్నారు. పోలింగ్ కేంద్రాల్లో దివ్యాంగుల కోసం వీల్ చైర్, ర్యాంపులు వంటి వసతులు కల్పిస్తామని, పోలింగ్ కేంద్రానికి రాలేని వద్దులు, దివ్యాంగులకు ఇంటి వద్దనే ఓటు వేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో 100 శాతం పోలింగ్ నమోదుకు సహకరించాలని కోరారు. ఓటరు నమోదుపై ఎన్నికల కమిషన్ ముద్రించిన కరపత్రాలను దివ్యాంగులతో కలిసి కలెక్టర్ విడుదల చేశారు. అనంతరం బూత్ స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఆగస్టు 26, 27, సెప్టెంబర్ 2, 3 తేదీలలో నిర్వహించిన ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను వెంటనే పూర్తీ చేయాలనీ సూచించారు. ఇంటింటి సర్వే నిర్వహించి ఓటరు నమోదు, మరణించిన, చిరునామా మార్పు వంటి అంశాలను పరిశీలించి, తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామల దేవి, ఆర్డీఓ స్రవంతి, అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ ఆలయాలకు మహర్దశ

- మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి



నవతెలంగాణ-సారంగాపూర్

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతోనే ఆలయాలు మహర్ధశ వచ్చిందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని గోపాల్‌పేట్‌తండాలో రూ.10లక్షల నిధులతో శ్రీజగదంబ సేవాలాల్ మందిర పునర్నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గంలో 700 మందిరాల నిర్మాణం చేసుకున్నామని తెలిపారు. గిరిజనులకు 4శాతం ఉన్న రిజర్వేషన్ తెలంగాణ ప్రభుత్వం 10శాతం చేసిందన్నారు. ప్రతి తండా నేడు గ్రామ పంచాయతీగా చేసిన ఘనత సీఎం కేసిఆర్‌దన్నారు. ప్రతితాండలో జగదంబ సేవాలాల్ మందిరాలు నిర్మించామన్నారు. అలాగే నిర్మల్ జిల్లా కేంద్రంలో జగదంబ సేవాలాల్ మందిరం కోసం ఎకరం స్థలం, రూ. 2 కోట్ల మంజూరు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామిక వేత్త అల్లోల మురళీధర్ రెడ్డి, జిల్లా రైతు బంధు అధ్యక్షులు వెంకట్ రామ్ రెడ్డి, ఎంపీపీ మహిపాల్ రెడ్డి, ఏఎంసీ చైర్మెన్ ఆశ్రిత శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ ఛైర్మెన్ మాణిక్ రెడ్డి, అడెల్లి ఆలయ చైర్మన్ చందు, బీఆర్ఎస్ మండల కన్వీనర్ మాధవ్ రావు, మాజీ ఏఎంసీ చైర్మెన్ రాజ్ మహమ్మద్, నాయకులు గంగారెడ్డి, సల్ల సాయన్న, గ్రామ సర్పంచ్ రాథోడ్ రామారావ్, ఎంపీటీసీ శ్రీనివాస్ యాదవ్, ఆలయ గ్రామాల బంజారా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మూడో రోజుకు ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమ్మె

- ర్యాలీగా వెళ్లి మానవహారంతో నిరసన



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ యూనైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట చేపట్టిన సమ్మె బుధవారం మూడవ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా సమ్మె శిబిరం నుంచి కుమరం భీం చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ మానవహారంగా ఏర్పడి తమ డిమాండ్లను పరిష్కరించాలని నినాదాలు చేస్తు హోరెత్తించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ ప్రభుత్వ పీఆర్సీ ప్రకారం కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, ఎన్‌హెచ్‌ఎంలో పని చేస్తున్న ఉద్యోగులకు రెగ్యులర్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల చిన్నన్న, యూపీహెచ్‌సీ అధ్యక్షుడు ప్రశాంత్, కార్యదర్శి విజయ్, ఉద్యోగులు ఉన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

నవతెలంగాణ-నస్పూర్

కృష్ణాష్టమి వేడుకలు కృష్ణ కాలని శివాలయంలోని గీత మందిరంలో సత్సంగ గురువు దాసరి రాజేశం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.వారు. మాట్లాడుతూ నగర సంకీర్తన, మురళీకృష్ణ భగవానుని పూజ అభిషేకములు, శ్రీ విష్ణు సహస్రనాపారాయణం, 108 మంది భక్తుల చేత సహస్రనామాలతో లక్ష పుష్పార్చన, భజనలు, ఉపన్యాసాలు, 108 రకముల మధుర పదార్థములచే నైవేద్యం సమర్పించినట్లు పేర్కొన్నారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ పూజ కార్యక్రమంలో సత్సంగ కన్వీనర్ డీడీ ప్రసాద్, కార్యదర్శులు మల్లేష్, సీహెచ్ రాంబాబు, వీ రాజమౌళి, మనోహర్, ప్రచార కార్యదర్శి ఎం సారయ్య, మహిళా సభ్యులు డి.రాజేశ్వరి, వి.రమాదేవి, జి.లక్ష్మి, మంచిర్యాల, నస్పూర్ కాలనీ, ఆర్కే 8 కాలనీ, కృష్ణ కాలనీ గీతా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



జన్నారం : మండలంలో వివిధ పాఠశాలల్లో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వం గురువారం సెలవు ప్రకటించడంతో ప్రభుత్వ, ప్రైవేట్ పలు పాఠశాలలో బుధవారం వేడుకలు నిర్వహించారు. శ్రీకృష్ణ, గోపికల వేషాధారణతో చిన్నారులు అలరించారు. ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించారు. పండుగ విశిష్టతను తెలుపడానికి ఈ వేడుకలు నిర్వహించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ హైస్కూల్, రాఘవేంద్ర లిటిలాన్స్ వివేకానంద పాఠశాలల ప్రిన్సిపాల్ శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్, సతిష్ గౌడ్ పాల్గొన్నారు.

సింగరేణి సూపర్‌బజార్ సందర్శన

నవతెలంగాణ - రెబ్బెన

బెల్లంపల్లి ఏరియాలోని బెల్లంపల్లి, గోలేటిలోని సింగరేణి సూపర్‌బజార్‌లను సింగరేణి సూపర్‌బజార్ ఎండీ శ్యాముల్ సుధాకర్ సందర్శించారు. సూపర్‌బజార్‌లోని నిర్వహణ, పని తీరుపై ఆరా తీశారు. ఉద్యోగులు వినియోగించుకుంటున్న నిత్యవసర వస్తువులు, సూపర్‌బజర్‌లో ఉంచుతున్న తీరును పరిశీలించారు. అనంతరం జీఎం కార్యాలయానికి చేరుకోగా జీఎం కార్యాలయం అధికారులు ఆయనకు స్వాగతం పలికారు. జీఎం కార్యాలయం ఆవరణలో పుష్పగుచ్ఛాలు అందజేసి సన్మానించారు. అలాగే పూల మొక్కను బహూకరించారు. కార్యక్రమంలో రామగుండం రీజియన్ డీఎం ప్రకాష్, శ్రీరాంపూర్ ఏరియా డీఎం సుదర్శన్, కొత్తగూడెం డీఎం అశోక్, డీవైపీఎం రెడ్డిమల్ల తిరుపతి పాల్గొన్నారు.

గర్భిణులు, బాలింతలకు అవగాహన

నవతెలంగాణ-నేరడిగొండ

జాతీయ పోషణ మహోత్సవం పురస్కరించుకొని మండలంలోని పెద్దబుగ్గారం, వడూరు గ్రామాలలో బుధవారం పోషణ మాసం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ మంజుల మాట్లాడుతూ పోషణ అభియాన్‌లో భాగంగా చేపడుతున్న పలు కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. మహిళలు ఆరోగ్యవంతంగా ఉన్నప్పుడే సమాజం ఆరోగ్యవంతంగా ఉంటుందన్నారు. వడూర్ సర్పంచ్ గాదె సమత మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు పోషణ ఆహారం అందించడంలో ముఖ్యపాత్ర పోషించాలని సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్య అంగన్వాడీ సిబ్బంది, తల్లులు పాల్గొన్నారు.

తీజ్ ఉత్సవాలు జరుపుకోవడం అభినందనీయం

నవతెలంగాణ-ఖానాపూర్‌టౌన్

విద్యార్థినీలు తమ సాంప్రదాయలను మరిచిపోకుండా తీజ్ పండుగను జరుపుకోవడం అభినందనీయమని బీఆర్ఎస్ అభ్యర్థి జాన్సన్ నాయక్ అన్నారు. పట్టణంలోని సుభాష్ నగర్ బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థినీలు నిర్వహించిన తీజ్ ఉత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సాంప్రదాయ ఉత్సవంలో పాల్గొనడం తనకు ఆనందాన్ని ఇచ్చిందని జాన్సన్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ రాజేందర్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-దిలావర్‌పూర్

నర్సాపూర్ మండలంలోని అన్ని గ్రామాల్లో దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్ర పటానికి బుధవారం పాలాభిషేకం చేశారు. ఎన్నో రోజులుగా జిల్లా ప్రజలు ఆర్మూర్ నుండి ఆదిలాబాద్ వరకు రైలు మార్గం కోసం ఎదురుచూస్తున్న దాన్ని సాకారం చేసిన ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. ప్రత్యేక చొరవతో రైల్వేలైన్ ఏర్పాటు ప్రక్రియను చేపట్టినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఠాకుర్ అర్జున్ సింగ్, జిల్లా అధికార ప్రతినిధి నరేందర్ బర్కుంట, జిల్లా కార్యదర్శి మిట్టపల్లి రాజేందర్, మండల నాయకులు దుసముడి సవీన్, ప్రశాంత్, లక్ష్మణ్, మహేశ్, అశోక్, దత్తు, రాకేష్, హన్మండ్లు, వార్డ్ మెంబర్ సాయికృష్ణ, మహేశ్ పాల్గొన్నారు.

రేపు బద్దిపొచ్చమ్మ ఆలయంలో కుంకుమార్చన

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

శ్రావణ మాసం పర్వదినాలను పురస్కరించుకుని ఆలయాల్లో పలు కార్యక్రమాలు చేపడుర్తున్నారు. ఇందులో భాగంగా చివరి శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకొని శ్రీ వేములవాడ బద్ది పోచమ్మ ఆలయంగా ప్రసిద్ధిగాంచిన ఆదిలాబాద్ పట్టణంలోని కొలిపుర కాలనీలో గల శ్రీబద్ది పోచమ్మ ఆలయంలో సామూహిక కుంకుమార్చన నిర్వహించనున్నారు. ఈనెల 8న జరిగే కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆలయ పూజారి ప్రశాంత్ దేష్ముఖ్ పేర్కొన్నారు.

బాధిత కుటుంబాలకు జాన్సన్ నాయక్ పరామర్శ

నవతెలంగాణ-జన్నారం

మండలంలోని కలమడుగు, మురిమడుగు గ్రామాల్లో వివిధ కారణాలతో మృతిచెందిన పలువురు బాధిత కుటుంబాలను ఖానాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్నాయక్ బుధవారం పరామర్శించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఖానాపూర్‌లో బీఆర్ఎస్ జండాను మరోసారి ఎగరవేయడానికి కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలన్నారు. ప్రభుత్వం చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు తెలపాలన్నారు. కార్యకర్తలంతా ఐక్యంగా ఉండి, తెలంగాణ రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితిని గెలిపించడానికి సమిష్టిగా కృషిచేసి గెలిపించాలని కోరారు.

వేగ నియంత్రిక సూచికలు ఏర్పాటు

నవతెలంగాణ-భీమారం

మండల కేంద్రంలోని మంచిర్యాల-చెన్నూర్ జాతీయ రహదారిపై వేగ నియంత్రికలను బుధవారం ఏర్పాటు చేశారు. మండల కేంద్రం జనావాస రద్దీ ప్రాంతంగా గుర్తించిన అధికారులు ప్రమాధాల నివారణకు రోడ్డు డివైడర్ ప్రారంభం నుంచి వివిధ వేగ నియంత్రిక సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఇందులో బాగంగా మండల కేంద్రంలో ఏ వాహనమైనా గంటకి 40 కి.మీ మీటర్ల వేగాన్ని మించరాదని, మూల మలుపు, రద్దీ ప్రాంతం, శబ్ద నియంత్రణ, అధికంగా వాహనాలు హారన్ కొట్టకూడదనే వంటి వివిధ రకమైన ఆర్టీఏ నిబంధనలకు సంబంధించిన గుర్తుల బోర్డులను వాహన దారులకు ముదస్తు హెచ్చరికలుగా ఏర్పాటు చేశారు. దీంతో అధిక వేగాన్ని నియంత్రించి ప్రమాదాలను నివారించేందుకు ఎంతగానో ఉపకరిస్తాయని ప్రజలు బావిస్తున్నారు.

10న పొలాల పండగను విజయవంతం చేయండి

నవతెలంగాణ-జన్నారం

ఈ నెల 10వ తేదీన మండల కేంద్రంలోని ఆర్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో నేతకాని సంఘం మండల శాఖ, నేతకాని విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సాయిని ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించే పొలాల అమావాస్య పండగ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆ నేతకాని మహార్ కులక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర నాయకులు బోర్లకుంట ప్రభుదాస్, తాళ్లపల్లి రాజేశ్వర్, సునర్కార్ లక్ష్మణ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ పొలాల అమావాస్య పండగ మహోత్సవాన్ని పెద్దపల్లి పార్లమెంటు సభ్యుడు బోర్లకుంట వెంకటేష్ నేత, బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య నేతకాని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం రాజేష్‌లు హాజరవుతారన్నారు. ఈ మహోత్సవాన్ని నేతకాని కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో నేతకాని సంఘం మండల అధ్యక్షుడు రత్నం లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ జాడి వెంకట్, నాయకులు దుర్గం నందయ్య, జునుగురి మల్లయ్య, రాజలింగు, అమృతరావు పాల్గొన్నారు.